**విలేఖరులు కావలెను**

ప్రతికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO: APTEL16151

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

సంపుటి: 3 | సంచిక: 36 | ఆదివారం, సెప్టెంబర్ 01, 2024 | ఎడిటర్: పి .వేణుగోపాల్ రెడ్డి | పేజీలు: 08 | వెల: రూ.2/-



# కుండపోత

- రోజంతా ముంచెత్తిన వాన.. బెజవాడ అతలాకుతలం
- పలు జిల్లాల్లోనూ జనజీవనం అస్తవ్యస్తం
- బెజవాడ, గుంటూరుల్లో 9 మంది బలి
- ముంపులో 62,550 హెక్టార్ల పంటలు
- కొండ రాళ్లు ఇళ్లపై పడి ఆరుగురు దుర్మరణం
- వాగులో కారు కొట్టుకుపోయి ముగ్గురు మృతి
- పొంగి పొర్లుతున్న వాగులు, వంకలు
- నూజివీడులో పెద్ద చెరువుకు గండి తాళ్ల సాయంతో బయటపడిన స్థానికులు
- కాజ టోల్‌ప్లాజా వద్ద హైవే పైకి భారీగా వరద బెజవాడలో 50 ఏళ్ల రికార్డు వాన
- ఒక్క 'తూర్పు'లోనే 174.2 మి.మీ. నమోదు రెండు ప్రధాన హైవేలపైకీ నీరు

**వాయుగుండం ప్రభావంతో శనివారం పలు జిల్లాల్లో కుండపోతగా వర్షం పడింది. ఉదయం నుంచి కురిసిన జడివాన జనజీవనాన్ని అస్తవ్యస్తం చేసింది. ఆకాశానికి చిల్లు పడినట్లుగా ఎడతెరిపి లేకుండా జోరుగా వర్షం పడుతూనే ఉండటంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వరద నీటితో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. . రాష్ట్రవ్యాప్తంగా 9 మంది చనిపోగా, 62,550 హెక్టార్లలో పంటలు ముంపుబారిన పడ్డాయి. గుంటూరు జిల్లా కాజా టోల్‌ప్లాజా వద్ద నడుం లోతున వరదనీరు ప్రవహించి, కోల్‌కతా-చెన్నై హైవే బ్లాక్ అవడంతో వాహనదారులు అవస్థలు పడ్డారు. మరోవైపు ఎన్టీఆర్ జిల్లా నందిగామ సమీపంలో వాగు పొంగి హైదరాబాద్-విజయవాడ హైవేపైకి నీరు చేరడంతో కొంతసేపు ట్రాఫిక్ మళ్లించాల్సి వచ్చింది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా అనేకచోట్ల విస్తారంగా వర్షాలు కురిశాయి. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన భారీ వర్షాలు పడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా 62,550 హెక్టార్లలో పంట ముంపుబారిన పడినట్లు వ్యవసాయ శాఖ ప్రాథమికంగా అంచనా వేసింది. వరి 50వేల హెక్టార్లు, పత్తి 5వేలు, మొక్కజొన్న 3,100, కంది 2వేల, మినుము వెయ్యి, వేరుశనగ 500, ఇతర పంటలు 950 హెక్టార్లలో ముంపునకు గురైనట్లు ఆ శాఖ డైరెక్టర్ డిల్లీరావు తెలిపారు. అపరాల పంటలు దెబ్బతినగా, పత్తి, మిర్చి పైర్లు ఉరకెత్తే స్థితిలో ఉన్నాయి. వాగులు, వంకలు, కాలువలు పొంగి, లో-లెవల్ వంతెనలపై నీరు పారింది. భారీవర్షాల నేపథ్యంలో కలెక్టరేట్లలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి, వర్షాలు, వరద పరిస్థితిని అధికారులు సమీక్షిస్తున్నారు.**

ఉమ్మడి కర్నూలు జిల్లాలో పత్తి, టమోటా, ఉల్లి వంటి ప్రధాన పంటలు నీట మునిగాయి. నెల్లూరు జిల్లా కందుకూరు ప్రాంతంలో కురిసిన వర్షం ఖరీఫ్‌లో సాగు చేసిన పైర్లకు జీవం పోయడంతో పాటు నెల క్రితం విస్తారంగా వేసిన జామాయిలుకు మేలు చేస్తుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గుంటూరులో సుమారు 18గంటల పాటు కురిసిన వర్షంతో అవుట్‌ఫాల్ డ్రెయిన్లు పొంగి వీధుల్లోకి పొర్లడంతో రోడ్లపై పార్కింగ్ చేసిన వాహనాలు కొట్టుకుపోయాయి. జాతీయ రహదారిపై కాజా టోల్‌ప్లాజా వద్ద నడుం లోతున వరదనీరు ప్రవహించడంతో హైవే బ్లాక్ అయింది. పల్నాడు జిల్లా పెదకూరపాడు, గురజాల, మాచర్ల నియోజకవర్గాల్లో వాగులు రోడ్లపై ప్రవహిస్తుండటంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఊయందున వాగులో కొట్టుకు పోతున్న వెంకట్రావు అనే వ్యక్తిని వీఆర్‌వో బాషా కాపాడారు. అచ్చంపేట వద్ద రెండు వాగులు పొంగడంతో ఆర్టీసీ బస్సు నీటిలో చిక్కుకుంది. బస్సును సురక్షితంగా ఒడ్డుకు తరలించారు. ప్రకాశం జిల్లా నల్లమల అటవీప్రాంతంలో కురిసిన భారీవర్షంతో నెమలిగుండ్ల రంగనాయకస్వామి ఆలయం వద్ద గుండ్లకమ్మ ఉధృతంగా ప్రవహించగా కొందరు భక్తులు గుడి వద్ద చిక్కుకుపోయారు. పోలీసులు ట్రాక్టర్‌పై వారిని తీసుకొచ్చారు.

## హైదరాబాద్ లో మరో జూ పార్క్..




# నవ శకానికి నాడు నాంది!

- చంద్రబాబు తొలిసారి ముఖ్యమంత్రి అయి 30 ఏళ్లుసంక్షోభ సమయంలో పాలన, పార్టీ పగ్గాలు
- పనితీరు, ప్రతిభతో పాలనలో కొత్త పుంతలు
- సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణలతో పరుగులు
- 'విజన్' పాలిటిక్స్‌కు తొలిసారిగా శ్రీకారం
- సీఈవో – సీఎం'గా ప్రపంచవ్యాప్త గుర్తింపు
- నాలుగు సార్లు సీఎంగా బాబు ఘనత
- నేటికీ అదే ఉత్సాహం... కొత్తదనం

'ఈ రోజు గడిస్తేచాలు. మళ్లీ ఎన్నికల్లో గెలిస్తే చాలు' అంటూ ఎప్పటికప్పుడు రాజకీయ లాభం చూసుకునే రోజులవి! అలాంటి రోజుల్లోనే... 'విజన్' పాలిటిక్స్‌తో దేశంలో చరిత్ర సృష్టించిన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు. అత్యంత సంక్షుభిత రాజకీయ వాతావరణంలో 1995 సెప్టెంబరు ఒకటో తేదీన ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అంటే... నేటితో 30వ ఏట అడుగు పెడుతున్నట్లు! సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు ఎంత కాలం ఆ పదవిలో ఉంటారోనన్న సందేహాలను పటాపంచలు చేస్తూ... తెలుగువారిలో అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా ఉన్న నేతగా రికార్డు సృష్టించారు. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో 45 ఏళ్ల పిన్న వయసులో ఆ పదవిని అధిష్టించిన తొలి వ్యక్తిగా గుర్తింపు పొందారు. రాష్ట్రానికి సీఈవోగా ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందారు. ఉదయం నుంచి రాత్రి వరకూ ఎడతెగకుండా పనిచేస్తూ శ్రమించే ముఖ్యమంత్రిగా ముద్ర పొందారు. ఆ ముద్ర ఆయనను ప్రజలకు దగ్గర చేసి వారి హృదయాల్లో చోటు కల్పించింది. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తొలి రోజే ఆయన నాటి అసెంబ్లీలో కాంగ్రెస్ పక్ష నేత పి.జనార్దన రెడ్డి ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి కొత్త సంప్రదాయానికి తెరదీశారు.కాంగ్రెస్ పక్ష నేత పి.జనార్దన రెడ్డి ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి కొత్త సంప్రదాయానికి తెరదీశారు.

# కుండపోత

ఉమ్మడి కర్నూలు జిల్లాలో పత్తి, టమోటా, ఉల్లి వంటి ప్రధాన పంటలు నీట మునిగాయి. నెల్లూరు జిల్లా కందుకూరు ప్రాంతంలో కురిసిన వర్షం ఖరీఫ్‌లో సాగు చేసిన పైర్లకు జీవం పోయడంతో పాటు నెల క్రితం విస్తారంగా చేసిన జామాయిలుకు మేలు చేస్తుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గుంటూరులో సుమారు 18గంటల పాటు కురిసిన వర్షంతో అవుట్‌ఫాల్ డ్రెయిన్లు పొంగి వీధుల్లోకి పొర్లడంతో రోడ్లపై పార్కింగ్ చేసిన వాహనాలు కొట్టుకుపోయాయి. జాతీయ రహదారిపై కాజా టోల్‌ప్లాజా వద్ద నడుం లోతున వరదనీరు ప్రవహించడంతో హైవే బ్లాక్ అయింది. పల్నాడు జిల్లా పెదకూరపాడు, గురజాల, మాచర్ల నియోజకవర్గాల్లో వాగులు రోడ్లపై ప్రవహిస్తుండటంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఊయ్యందన వాగులో కొట్టుకు పోతున్న వెంకట్రావు అనే వ్యక్తిని వీఆర్‌వో బాషా కాపాడారు. అచ్చంపేట వద్ద రెండు వాగులు పొంగడంతో ఆర్టీసీ బస్సు నీటిలో చిక్కుకుంది. బస్సును సురక్షితంగా ఒడ్డుకు తరలించారు. ప్రకాశం జిల్లా నల్లమల అటవీప్రాంతంలో కురిసిన భారీవర్షంతో నెమలిగుండ్ల రంగనాయకస్వామి ఆలయం వద్ద గుండ్లకమ్మ ఉధృతంగా ప్రవహించగా కొందరు భక్తులు గుడి వద్ద చిక్కుకుపోయారు. పోలీసులు ట్రాక్టర్‌పై వారిని తీసుకొచ్చారు. కాకినాడ జిల్లాకు వాతావరణశాఖ జిల్లాకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఏకధాటిగా కురుస్తున్న వర్షాలతో కాకినాడ పోర్టు నుంచి మూడోరోజు కూడా విదేశాలకు బియ్యం ఎగుమతులు నిలిచిపోయాయి. ఏలూరు జిల్లా నూజివీడులోని తిరువూరు బస్టాండు సమీపాన పెద్ద చెరువుకు భారీ గండిపడటంతో పలుపు ప్రాంతాలు జలమయమయ్యాయి. స్థానికులు తాళ్ల సహాయంతో సురక్షిత ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చింది. మడుపల్లి తాతయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలికల ఎస్సీ హాస్టల్ ప్రాంతాన్ని వరద చుట్టుముట్టింది. దీంతో హాస్టల్‌లో ఉన్న 157మంది బాలికలను పట్టణంలోని బాలికల సమీకృత వసతి గృహానికి తరలించారు. ఇంకోవైపు నూజివీడు సమీపాన రామిరేడు ఉప్పొంగడంతో పోతిరెడ్డిపల్లి గ్రామం వైపు వెళ్లే ఒక దేవాలయ సమీపాన ఫంక్షన్‌కు హాజరైన 25మందికి పైగా నీటిలో చిక్కుకుపోయారు. అధికారులు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దింపి వారందరినీ సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. వర్షాలకు తిరుమలలో ఓ భారీ వృక్షం కూలడంతో భక్తులకు తీవ్రగాయాలపాలయ్యారు. ఏఎంసీ ప్రాంతంలోని 305వ కాటేజీ వద్ద చెట్టెక్కి చెందిన ఉమామహేశ్వరి కూర్చొని ఉండగా, సమీపంలోని భారీ వృక్షం కూలిపోయింది. చెట్టు కొమ్మలు ఆమెకు తగలడంతో స్థానిక అశ్విని ఆస్పత్రికి తరలించి వైద్యం చేశారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం తిరుపతి స్విమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఫారెస్ట్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని కూలిన వృక్షాన్ని తొలగించారు. శుక్రవారం రాత్రి నుంచి శనివారం రాత్రి వరకు తిరుమలలో చిరుజల్లులు కురుస్తూనే ఉన్నాయి. చలి విపరీతంగా పెరిగింది. భారీ వర్షం కారణంగా మంగళగిరి-నంబూరు మధ్య రైల్వే ట్రాక్ దెబ్బతింది. దీంతో శనివారం మంగళగిరి వైపు నుంచి గుంటూరుకు వచ్చే రైళ్లను నిలిపేసి డౌన్‌లైన్‌లో నడిపారు. ఈ కారణంగా విజయవాడ-హుబ్లీ ఎక్స్‌ప్రెసును ఐదున్నర గంటలపాటు మంగళగిరి రైల్వేస్టేషన్‌లో నిలిపేశారు. మధ్యాహ్నం 2.24 గంటలకు మంగళగిరి వచ్చిన ఈ రైలు రాత్రి 8గంటలకు కదిలింది. అలాగే, విజయవాడ-చెన్నై సెంట్రల్ జనశతాబ్ది ఎక్స్‌ప్రెస్ 2గంటలు ఆలస్యంగా వెళ్లింది. ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. మరోవైపు మణిపురం క్యాబిన్ వద్ద డ్రెయినేజీ నీరు ట్రాక్ పైకి చేరడంతో త్రివేండ్రం సెంట్రల్‌కు బయలుదేరిన శబరి ఎక్స్‌ప్రెసను గుంటూరు రైల్వేస్టేషన్‌లో 40నిమిషాలు నిలిపేశారు. ట్రాక్‌కు మరమ్మతులు చేసేందుకు అవసరమైన సామగ్రిని వేజండ్ల రైల్వేస్టేషన్ నుంచి మంగళగిరికి తరలించారు.

# గుట్ట విమాన గోపురానికి త్వరలోనే స్వర్ణ తాపడం

యాదాద్రి, ఆగస్టు 31 యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి గర్భగుడి విమాన గోపురానికి స్వర్ణతాపడం చేయించే పనుల్లో కదలిక వచ్చింది. యాదగిరిగుట్టలో చేపట్టాల్సిన ఆలయ అభివృద్ధి పనులపై పూర్తిస్థాయి నివేదిక రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తాజాగా అధికారులకు ఆదేశించడంతో ఈ దిశగా చర్యలు ప్రారంభమయ్యాయి. దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులతో శుక్రవారం నిర్వహించిన సమీక్షలో విమాన గోపురానికి స్వర్ణతాపడం పనులు వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కాగా, ఆలయ ఉద్ఘాటనకు ముందు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్.. స్వామివారి ఆలయంలోని విమానగోపురానికి తిరుమల మాదిరిగా బంగారం తాపడం పనులు చేయించాలని ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందుకోసం భక్తుల నుంచి విరాళాలు సేకరించాలని నిర్ణయించి, తొలి విరాళంగా కిలో 16 తులాల బంగారం అందజేశారు. కేసీఆర్‌తోపాటు అప్పటి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు కూడా విరాళాలు అందజేశారు. అయితే 2022లో ఆలయ ఉద్ఘాటన అనంతరం భక్తుల నుంచి ఆశించిన స్థాయిలో విరాళాలు, బంగారం రాకపోవడంతో విమాన గోపురానికి బంగారం తాపడం పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. స్వామివారి విమాన గోపురానికి బంగారం తాపడం పనులపై ప్రభుత్వ నిర్ణయంతో.. ప్రస్తుతం ఆలయ పరిధిలో ఉన్న విరాళాలు, బంగారం ఎంతమేరకు ఉందన్న అంశంపై అధికారులు లెక్కలు తీస్తున్నారు. స్వామివారి ప్రధానాలయంలోని విమాన గోపురం మొత్తం 10,500 చదరపు అడుగులు ఉండగా, 60 కిలోల బంగారంతో తాపడం పూర్తయ్యే అవకాశం ఉందని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం భక్తులు సమర్పించిన చందాలు రూ.20.50 కోట్ల మేరకు ఉన్నాయి. మొక్కుల చెల్లింపులో భాగంగా వచ్చిన మిశ్రమ బంగారం దాదాపు 12 కిలోల వరకు, విరాళంగా ఇచ్చిన బంగారం 10.5 కిలోలు ఉంది. భక్తులు సమర్పించిన వెండి 2,300 కిలోల వరకు ఉంది. బంగారంతోపాటు ప్రస్తుతం ఆలయ బ్యాంకు ఖాతాలో ఉన్న విరాళాల నిధులతో 60 కిలోల వరకు బంగారం సమకూరే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో బంగారు తాపడం పనుల కోసం ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఆలయ అధికారులు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# నవ శకానికి నాడు నాంది!

ముఖ్యమైన అంశాలు ఉన్నప్పుడు తన అధ్యక్షతన అఖిలపక్ష సమావేశాలు నిర్వహించి అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకొని ముందుకు వెళ్లేవారు. ఆయన నిర్వహించినన్ని అఖిలపక్ష సమావేశాలు తర్వాతి కాలంలో మరెవరూ నిర్వహించలేదు. అలాగే... అనేక వర్గాల ప్రజలతో జూబిలీ హాల్‌లో సమావేశాలు నిర్వహించి వారి సమస్యలు తెలుసుకొని దానికి అనుగుణంగా విధానాలు రూపొందించారు. ముఖ్యమంత్రి హోదాలో తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అధికార యంత్రాంగాన్ని నిరంతరం అప్రమత్తంగా ఉంచేవారు. హైదరాబాద్‌లో కనీస వసతుల అభివృద్ధికి ఈ ఆకస్మిక తనిఖీలు చాలా ఉపయోగపడ్డాయి. ఆయన జిల్లాల పర్యటనకు వస్తున్నారంటే ఎక్కడ ఏ లోపాన్ని పట్టుకొంటారోనన్న భయంతో అధికారులు ఒకటికి రెండుసార్లు అన్నీ సరిచూసుకొనేవారు. పచ్చదనం- పరిశుభ్రం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు చేపట్టి నగరాలు, పట్టణాల్లో పరిశుభ్రత పెంచారు. ప్రతి నెలా రెండో శనివారం దీనికి కేటాయించారు. 'ఫైలు'... అంటే 'పెండింగ్' అనే అర్థం ఉన్న రోజులవి. అలాంటి సమయంలో ఫైళ్ల పరిష్కారానికి వారోత్సవాలు నిర్వహించిన ఘనత దేశంలో మొట్ట మొదట చంద్రబాబుకే దక్కింది. ఏ స్థాయి అధికారి ఎన్ని రోజుల్లో ఫైళ్లు పరిష్కరించాలో గడువు విధించారు. భవన నిర్మాణ అనుమతులు వంటి దరఖాస్తులపై నిర్దిష్ట గడువులోపు నిర్ణయం తీసుకోకపోతే... దానంతట అదే అనుమతి మంజూరయ్యే విధానాన్ని కూడా ఆయనే తెచ్చారు. ఏ మంత్రి వద్ద ఫైళ్లు ఎన్ని రోజులు పెండింగ్‌లో ఉన్నాయో ప్రతి మంత్రివర్గ సమావేశంలో మంత్రులకు లెక్కరాసి ఇచ్చేవారు. తన వద్ద ఫైళ్ల క్లియరెన్స్‌కు ఎన్ని రోజులు పడుతోందో కూడా ఆయన బహిరంగంగా చెప్పేవారు. దీనివల్ల ఫైళ్లు వేగంగా కదలడం మొదలైంది. ప్రభుత్వ శాఖలను కంప్యూటరీకరించడం చంద్రబాబు సాధించిన అతి పెద్ద విజయం. అన్ని శాఖల పరిధిలోని మొత్తం సమాచారాన్ని కంప్యూటర్లలోకి ఎక్కించడానికి ఆయన అధికారుల వెంటపడ్డారు. చంద్రబాబు హయాంలోనే 'ఈ-సేవ' కేంద్రాలు ప్రారంభించారు. ప్రభుత్వ కార్యాలయాల్లోకి అడుగు పెట్టకుండానే బిల్లుల చెల్లింపు, సర్టిఫికెట్లు తీసుకోవడం అప్పుడే మొదలైంది. తర్వాతి కాలంలో దేశంలోని అన్ని రాష్ట్రాలు ఈ విధానాన్ని అనుసరించాయి. జిల్లా కేంద్రాల్లోని ప్రభుత్వ కార్యాలయాలను రాష్ట్ర రాజధానితో ఆన్‌లైన్‌లో అనుసంధానించడం, పలు శాఖలను ఒకే పోర్టల్ పరిధిలోకి తేవడం వంటి వినూత్న విధానాలు కూడా చంద్రబాబు హయాంలోనే పురుడు పోసుకొన్నాయి. పరిశ్రమలు, పెట్టుబడుల సాధనలో చంద్రబాబు వినూత్నమైన పంథాలో సాగారు. అదీ ఇదీ అని కాకుండా... వీలైనన్ని రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించారు. హైదరాబాద్ శివార్లలో ఫార్మా కంపెనీల కోసం ఫార్మా పార్క్ ఏర్పాటు చేశారు. దేశంలో మొదటిసారిగా ప్రైవేటు రంగంలోని వారితో హైదరాబాద్‌లో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మింపచేశారు. రాష్ట్రానికి పెట్టుబడులు పెరగడానికి ఈ విమానాశ్రయం బాగా దోహదం చేసింది. హైదరాబాద్ సహా ఉమ్మడి రాష్ట్రమంతా రోడ్ల వెడల్పును భారీ స్థాయిలో చేపట్టింది చంద్రబాబే. యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చిన చంద్రబాబు దాని కోసం ఏం చేయాలన్నదానిపై అనేక సమావేశాలు నిర్వహించారు. ఐటీపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రపంచంలో అగ్రగామి ఐటీ కంపెనీ మైక్రోసాఫ్ట్ తన డెవలప్‌మెంట్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయించడంలో సఫలమైన చంద్రబాబు ఆ తర్వాత వెనుతిరిగి చూడలేదు. హైదరాబాద్న్, ఆంధ్రప్రదేశ్ 'బ్రాండ్' పెంచేదుకు అమెరికాలో విస్తృతంగా రోజుల తరబడి పర్యటించి ప్రతి కంపెనీ వద్దకు తానే తిరిగారు. వచ్చిన కంపెనీలకు భవనాలు వెతికి పెట్టడం మొదలుకొని ఇంటర్‌నెట్ ప్యాకేజీలు మాట్లాడిపెట్టడం, ఉద్యోగులకు శిక్షణ ఇప్పించడం వంటి మొత్తం పనులను ప్రభుత్వ అధికారులతో చేయించారు. ఫోన్ కంపెనీలతో మాట్లాడి ఐటీ కంపెనీలకు ప్రత్యేక రాయితీతో ప్యాకేజీలు ఇప్పించారు. వాటికి అవసరమైన వసతులతో మొదట హైటెక్ సిటీ భవనం నిర్మింప చేయడంతోపాటు తర్వాతి కాలంలో ఏకంగా సైబరాబాద్ నిర్మాణానికి బాటలు వేశారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంలో పనులు వేగంగా జరుగుతాయన్న పేరు రావడంతో... అనేక కంపెనీలు క్యూ కట్టాయి. అవినీతికి ఆస్కారం లేకుండా పెట్టుబడులు సాధించారు. ఐటీ కంపెనీలకు అవసరమైన మానవ వనరుల కోసం రాష్ట్రంలో ఇబ్బడి ముబ్బడిగా ఇంజనీరింగ్ కళాశాలలు పెంచే ప్రక్రియ ఆయన హయాంలోనే మొదలైంది. ఇంకా... ప్రాథమిక విద్య నుంచి ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం చేశారు. విద్య మీద దృష్టి పెరగడంతో ఐఐటీల్లో రాష్ట్రానికి భారీగా సీట్లు రావడం మొదలైంది. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచడం కోసం పట్టుబట్టి ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ తెచ్చారు. ముఖ్యమంత్రిగా తన తొలి హయాంలోనే చంద్రబాబు సంస్కరణలను బలంగా ముందుకు తీసుకెళ్లారు. దీనివల్ల ఆయన రాజకీయంగా నష్టపోయినా... తర్వాతి కాలంలో అనేక రంగాలు దానివల్ల పురోగమించాయి. విద్యుత్ రంగంలో ఆయన చేపట్టిన సంస్కరణలు జవాబుదారీతనాన్ని పెంచాయి. ఆ రంగంలో మౌలిక వసతులను ఆయన బాగా అభివృద్ధి చేయడం తర్వాతి కాలంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సఫలం కావడానికి దోహదం చేసింది. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రైవేటు సంస్థలు తమ పెట్టుబడులతో రోడ్లు వేసి టోల్ విధానాన్ని అమలు చేయించారు. దీనివల్ల దేశవ్యాప్తంగా రోడ్ నెట్‌వర్క్ విపరీతంగా అభివృద్ధి అయింది. ప్రభుత్వ రంగంలో ఉండి ఎదుగూ బొదుగూ లేని టెలిఫోన్ వ్యవస్థలోకి ప్రైవేటు కంపెనీలు అడుగు పెట్టడానికి చంద్రబాబు అధ్యక్షతన ఏర్పాటైన కేంద్ర స్థాయి కమిటీ సిఫారసులు ఉపకరించాయి. కేవలం నివేదిక ఇవ్వడానికి పరిమితం కాకుండా... సిఫారసులు అమలయ్యేలా చంద్రబాబు కేంద్రంపై ఒత్తిడి తెచ్చారు

# కొత్త ఏడాదిలోనే పంచాయతీ ఎన్నికలు!

హైదరాబాద్, ఆగస్టు 31 రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు కొత్త సంవత్సరంలో జరగనున్నాయి. జనవరిలో ఎన్నికలు జరుగుతాయని ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తోంది. దీనికి అవసరమైన అన్ని రకాల కసరత్తు జరుగుతోంది. రాష్ట్రంలో కుల గణన పూర్తి చేసిన తర్వాతే పంచాయతీలకు ఎన్నికలు నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తాజాగా చెప్పారు. దీనికి అనుగుణంగానే కుల గణన కోసం ముందుగా కొత్త బీసీ కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతమున్న కమిషన్ గడువు ఆగస్టు 31వ తేదీతో ముగిసింది. కొత్త కమిషన్ చైర్మన్, సభ్యులపై సీఎం రేవంత్ ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. త్వరలో కొత్త కమిషన్‌ను ప్రకటిస్తామని ముఖ్యమంత్రి ఇటీవల మీడియాతో చెప్పారు. దీంతో పంచాయతీ ఎన్నికలు ఎప్పుడనే చర్చ రాజకీయ వర్గాల్లో ఊపందుకుంది. కాగా బీసీ కమిషన్ ఏర్పాటైన వెంటనే యుద్ధ ప్రాతిపదిక కుల గణన చేపడుతుంది. కుల గణనకు అవసరమైన విధివిధానాలు, నమూనాలు, పద్ధతులు, సర్వే ప్రశ్నలపై ప్రభుత్వం ఇప్పటికే ఒక అవగాహనకు వచ్చినట్లు తెలిసింది. ఆయా రాష్ట్రాల్లో చేపట్టిన కుల గణనపై సమాచారాన్ని కూడా తెప్పించుకున్నారు. బిహార్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో చేపట్టిన కుల గణనపై అధ్యయనం చేశారు. కుల గణనకు అవసరమైన నిధుల్ని సమకూర్చాలని ఆర్థిక శాఖకు సమాచారాన్ని చేరవేసినట్లు తెలిసింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిధుల కేటాయింపునకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పినట్లు సమాచారం. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే తన పనిలో తానుంది. వార్డుల వారిగా ఓటర్ల వివరాలు తెప్పించే పని మొదలుపెట్టింది. గురువారం జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తగు సూచనలిచ్చారు. కుల గణనకు సంబంధించి ఇతర రాష్ట్రాల్లో చేపట్టిన ప్రక్రియను పరిశీలిస్తే.. తెలంగాణలో రెండు నుంచి ఆరు నెలల సమయంలో కుల గణన పూర్తి చేయవచ్చు. అయితే యుద్ధప్రాతిపదికన చేపడితే రెండు నెలల్లో పూర్తి చేయవచ్చుననే ప్రతిపాదనకు ప్రభుత్వం ఓకే చెప్పినట్లు తెలిసింది. అయితే ఈ కసరత్తునంతా బీసీ కమిషన్ ఆధ్వర్యంలో జరగాలి. అప్పుడే దానికి చట్టబద్ధత ఉంటుంది. కొత్తగా కమిషన్ ఏర్పాటు అయిన వెంటనే గణన చేపడితే ప్రక్రియ రెండు నెలల్లోపు పూర్తవుతుంది. వచ్చిన డేటాను క్షేత్రస్థాయి పరిశీలన చేసి, దాన్ని విశ్లేషించే కసరత్తు కమిషన్ చేయాల్సి ఉంటుంది. ఇది పూర్తయిన తర్వాత రిజర్వేషన్ల శాతంపై కమిషన్ ఒక నిర్ణయానికి వస్తుంది. ఈ లెక్కన సెప్టెంబరులో కమిషన్ ఏర్పాటయితే కుల గణనకు నవంబరు వరకు సమయం తీసుకునే అవకాశం ఉంది. తర్వాత ఒకటి రెండు నెలల్లో వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి రిజర్వేషన్లపై తుది అంచనాకు రావొచ్చు. అంటే డిసెంబరు, జనవరి మొదటి వారంలో ఇదంతా పూర్తయ్యే అవకాశం ఉందని ప్రభుత్వా?ధికారి ఒకరు చెప్పారు. ఎన్నికలకు 15 రోజుల ముందుగా షెడ్యూల్ వెలువడుతుంది. ఈ లెక్కన జనవరి నెల చివరి వరకు రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు ముగిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక రాష్ట్రంలో పూర్తి స్థాయిలో రైతు రుణమాఫీ చేసిన తర్వాతనే పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. ఒకటి రెండు నెలల్లో ఈ ప్రక్రియ ను పూర్తి చేసి ఎన్నికలకు వెళ్తే.. కాంగ్రెసకు ప్రజల నుంచి సానుకూలత ఉంటుందని, ఆ దిశగా ముందుకెళ్లాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

## యూపీఎస్ వద్దు.. పాత పెన్షన్ విధానమే కావాలి

కేంద్ర ప్రభుత్వం సీపీఎస్ స్థానంలో యూపీఎస్ పెన్షన్ విధానాన్ని తీసుకు వస్తామని ప్రకటించడాన్ని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారు. సీపీఎస్, యూపీఎస్ రెండు పెన్షన్ విధానాలు వద్దేవద్దన్నారు. పాత పెన్షన్ విధానాన్ని మాత్రమే తీసుకు రావాలని డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలో వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకుల తో తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ) సమావేశం జరిగింది. సమావేశంలో జేఏసీ భవిష్యత్తు కార్యాచరణ, విస్తరణ, తదితర అంశాలపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో చైర్మన్ వి.లచ్చిరెడ్డి మాట్లాడుతూ సెప్టెంబరు 1 నుంచి 5 వరకు తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలోని అన్ని శాఖల్లోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సంఘాల నాయకులతో ప్రత్యక్షంగా కలువనున్నట్టు చెప్పారు. జేఏసీ విస్తరణ, భవిష్యత్తు కార్యాచరణ, తదితర అంశాలపై స్థానిక ఉద్యోగ, ఉపాధ్యాయ, మిగతా సంఘాల నేతలతో విస్తృతంగా చర్చిస్తామన్నారు. పాత పెన్షన్ విధానానికై శనివారం ప్రజా భవన్‌కు కొత్తగా కేంద్రం తెస్తామన్న యూపీఎస్, ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న సీపీఎస్ ఈ రెండు పెన్షన్ విధానాలు వద్దని.. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరేందుకు జేఏసీ ప్రతినిధులు శనివారం ఉదయం 9గంటలకు ప్రజా భవన్‌కు వెళ్లి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డిని కలిసి వినతిపత్రం అందచేస్తామని లచ్చిరెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు రాములు, కె.రామకృష్ణ, గోపాల్, రమాదేవి, దర్శన్‌గౌడ్, కత్తి జనార్ధన్, ప్రగతికుమార్, ఎస్.రాములు, సంపత్‌కుమారస్వామి, మేడి రమణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులు వీధుల్లో పోరాడుతుంటే..'జూ' ఏర్పాటుకు ప్రయత్నాలా?: కేటీఆర్

హైదరాబాద్/హైదరాబాద్ సిటీ, ఆగస్టు 31 తమకు కనీస అవసరాలు కల్పించాలంటూ ఓవైపు తెలంగాణ ఆడబిడ్డలైన విద్యార్థినులు వీధుల్లో పోరాటం చేస్తుంటే.. ఇంకోవైపు హైదరాబాద్‌లో మరో 'జూ'ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. అంటే.. విద్యార్థినుల సమస్యల పరిష్కారం కన్నా 'జూ'పార్క్ నిర్మాణానికే సీఎం ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని 'ఎక్స్' వేదికగా విమర్శించారు. దయచేసి సీఎంగారు ముందు ప్రజల సమస్యలను పరిష్కరించే అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. కాగా, ప్రజాపాలన పేరుతో ప్రజలను ఏమార్చి అధికారంలోకి వచ్చి దోపిడీ పాలన చేస్తున్న కాంగ్రెస్ నాయకులే డెకాయిట్లు అని బీఆర్ఎస్ ఎమ్మెల్యేవేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్‌ను డెకాయిట్ అంటూ మంత్రి ఉత్తమ్ సంబోధించడం దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు.

## హైదరాబాద్ లో మరో జూ పార్క్..

రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కొత్త విధానాన్ని రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. టూరిజంలో ముందంజలో ఉన్న ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను తెలుసుకోవాలని, వాటిలో మెరుగైనవి, మన రాష్ట్రానికి అనువుగా ఉన్న వాటిని అనుసరించాలని సూచించారు. స్పీడ్ (స్మార్ట్ ప్రోయాక్టివ్ ఎఫిషియెంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ) సమీక్షలో భాగంగా శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టూరిజం అభివృద్ధి ప్రాజెక్టులపై అధికారులతో సమావేశమయ్యారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, టూరిజం ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిష్టియానా, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ డోబ్రియల్ తో పాటు వివిధ విభాగాల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, హెల్త్ టూరిజం అభివృద్ధికి విడివిడిగా పాలసీలను రూపొందించాలని నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణలో ఉన్న ప్రాచీన ఆలయాలు, చారిత్రక స్థలాలతో పాటు అటవీ ప్రాంతాలు, వైద్య సదుపాయాలన్నింటినీ పర్యాటకులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రవాణాతో పాటు వసతి, పర్యాటకులకు అవసరమైన అన్ని సదుపాయలు ఉండేలా కొత్త టూరిజం ప్యాకేజీలుండాలని చెప్పారు. కవ్వాల్, అమ్రాబాద్ అటవీ ప్రాంతాల్లో సఫారీలను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని, కొన్ని చోట్ల రాత్రి విడిది ఉండే కాటేజీలను నిర్మించాలన్నారు. పర్యాటకానికి అనువైన ప్రాంతాలన్నీ గుర్తించి, వేటిని ముందుగా అభివృద్ధి చేయాలనేది టూరిజం, దేవాదాయ, అటవీ శాఖ అధికారులు కలిసికట్టుగా నిర్ణయించాలని చెప్పారు. కేవలం మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తే సరిపోదని, హరిత హోటళ్లు, వసతి గృహాలు నిర్మించి వదిలేస్తే సరిపోదని, నిరంతరం వీటి నిర్వహణ మెరుగ్గా ఉంటేనే పర్యాటకులను ఆకర్షిస్తాయని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. అందుకే కొత్తగా చేపట్టే ప్రాజెక్టులన్నింటినీ ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో చేపట్టాలని సూచించారు. అటు ఉద్యోగాల కల్పనతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడేలా టూరిజం అభివృద్ధి జరగాలని సీఎం స్పష్టం చేశారు. హైదరాబాద్ బయట దాదాపు వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో కొత్త జూ పార్క్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వివిధ ప్రాంతాల నుంచి జంతువులు, పక్షులను తీసుకువచ్చి కొత్త జూ పార్క్ లో ఉంచాలని, అర్బన్ ఫారెస్టీని అభివృద్ధి చేయాలని చెప్పారు. జామ్? నగర్? లో అనంత్ అంబానీ 3 వేల ఎకరాల్లో వనతార వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని నెలకొల్పిన విషయాన్ని ప్రస్తావించారు. అలా ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలు, సంస్థలను కూడా ఆహ్వానించాలని ముఖ్యమంత్రి చెప్పారు. అనంతగిరి ప్రాంతంలో అద్భుతమైన ప్రకృతి అటవీ సంపద ఉందని, అక్కడున్న 200 ఎకరాల ప్రభుత్వ భూములను హెల్త్ టూరిజం అభివృద్ధికి వినియోగించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. బెంగుళూరులోని జిందాల్ నేచర్ క్యూర్ ఇన్స్టిట్యూట్ తరహాలో నేచర్ వెల్? నెస్? సెంటర్ అక్కడ ఏర్పాటు చేయాలని చర్చించారు. వెల్? నెస్? సెంటర్ ఏర్పాటుకు జిందాల్ ప్రతినిధులు ఆసక్తిగా ఉంటే సంప్రదింపులు జరపాలని, ప్రకృతి వైద్య రంగంలో పేరొందిన ప్రముఖ సంస్థలను ఆహ్వానించాలని అధికారులకు సూచించారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అచ్చంగా టీటీడీ అనుసరించిన తరహాలోనే బోర్డుకు స్వయం ప్రతిపత్తి, విధి విధానాలు ఉండేలా అవసరమైతే చట్ట సవరణ చేయాలని ఆదేశించారు. యాదగిరిగుట్ట ఆలయ రాజ గోపురానికి బంగారు తాపడం పనులను ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి పనులు చాలావరకు అర్ధంతరంగా ఉన్నాయని సీఎం అభిప్రాయపడ్డారు. అలా ఆగిపోవడానికి వీల్లేదని, ఇప్పటివరకు ఏమేం అభివృద్ధి పనులు జరిగాయి.. ఇంకా ఏమేం అసంపూర్తిగా ఉన్నాయనే వివరాలతో వారం రోజుల్లో సమగ్ర నివేదికను అందించాలని ఆదేశించారు. అక్కడికి వచ్చే భక్తుల సౌకర్యాలు, విడిది చేసేందుకు కాటేజీలు నిర్మాణాలకు దాతలు, కార్పొరేట్ సంస్థల సహకారం తీసుకోవాలన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అద్భుతంగా యాదగిరిగుట్టను తీర్చిదిద్దాలని చెప్పారు. హైదరాబాద్ లో మరో జూ పార్క్.. ప్రస్తుతం కీసర గుట్టపై ఉన్న రామలింగేశ్వర ఆలయాన్ని అద్భుతంగా పునర్నిర్మించాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. ములుగు జిల్లాలోని రామప్ప ఆలయానికి ప్రతిరూపంగా.. అచ్చం అదే నమూనాతో కీసరగుట్ట ఆలయాన్ని నిర్మించాలని చెప్పారు. అక్కడ ఉపయోగించిన శ్యాండ్ బాక్స్ టెక్నాలజీ జోలికి వెళ్లవద్దని.. ఇప్పుడున్న అధునాతన టెక్నాలజీతో రామప్ప ఆలయ ఆకృతిలో యథాతథంగా కీసర ఆలయం పునర్మిర్మాణం చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ ఫోర్త్ సిటీలో వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న హెల్త్ సిటీలో హెల్త్ టూరిజంను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇక్కడ తమ సెంటర్లు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే సంస్థలకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహకాలు ఉండేలా కొత్త పాలసీ తయారు చేయాలని చెప్పారు. వివిధ దేశాల నుంచి వచ్చే వారికి వైద్య సేవలందించే వన్ స్టాప్ సొల్యూషన్ ప్యాకేజీలు రూపొందించాలని చెప్పారు. ఆన్ లైన్ లోనే అన్ని సేవల వివరాలను అందుబాటులో ఉంచాలని, నేరుగా ఎయిర్ పోర్ట్ నుంచి హాస్పిటల్ కు వెళ్లి, డాక్టర్ల అపాయింట్?మెంట్?, ట్రీట్మెంట్ తీసుకునేలా సదుపాయాలన్నీ ఉండాలని సూచించారు. దేశంలోనే అందరి దృష్టిని ఆకర్షించేలా హైదరాబాద్ ను మెడికల్ టూరిజం హబ్ గా తీర్చిదిద్దాలని అన్నారు.



# ఎం ఎస్ ఎం ఈ లతోనే ఉద్యోగ ఉపాధి అవకాశాలు




జన సముద్రం జిల్లా ప్రతినిధి;- దేశంలో అధికశాతం యువత సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల తోనే ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందుతున్నారని సీనియర్ రీసోర్స్ పర్సన్ ఎర్ర శివరాజ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని నవభారత్ డిగ్రీ కళాశాలలో జరిగిన "సఫల్ శిక్షణా కార్యక్రమం" లో భాగంగా రెండు రోజుల శిక్షణా కార్యక్రమాల ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. మన దేశంలో సుమారు 6.3 కోట్ల ఎం ఎస్ ఎం ఈ లు పనిచేస్తున్నాయని ఆయన అన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ద్వారానే అధికశాతం ఎగుమతులు జరుగుతున్నాయని ఆయన అన్నారు. దేశంలోని ఎగుమతుల్లో సుమారు 40 శాతం ఎగుమతులు కేవలం ఎం ఎస్ ఎం ఈ లు ద్వారానే జరుగుతుందన్నారు. చిన్న పరిశ్రమలను రక్షించుకునేందుకు యువతీ యువకులు పారిశ్రామిక రంగం లో ప్రవేశించాలని ఆయన కోరారు. ఎం ఎస్ ఎం ఈ లను ప్రోత్సహించడం కోసం ప్రభుత్వం సెమినార్లు, ఎగ్జిబిషన్లు, వర్క్ షాపులు, అవార్డులు , గుర్తింపులు నిరంతరం కొనసాగించాలని ఆయన సూచించారు.

ఈ శిక్షణా సమావేశంలో నవభారత్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చిక్కా ప్రభాకర్ గౌడ్, రీసోర్స్ పర్సన్లు కొడారి వెంకటేష్, వగ్గు క్రిస్టోఫర్, మాటూరి దశరథ, ఆవుల వినోద్, అధ్యాపకులు పూల్ చంద్, సంతోష్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# భువనగిరి పట్టణంలో ఎమ్మార్వో నూతన ఆఫీస్ నిర్మాణం చేయాలని రెవెన్యూ శాఖ మంత్రి కి వినతి పత్రం.... పోత్నాక్



జన సముద్రం జిల్లా ప్రతినిధి: భువనగిరి పార్లమెంట్ స్థాయి సాగునేటి కాల్వల పనులపై ఇరిగేషన్ అధికారులతో సమీక్షా సమావేశానికి

భువనగిరికి విచ్చేసిన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి స్వాగతం పలికిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సాంబెల్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్.

ఈ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యుడు కుంభం కుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి, మర్యాదపూర్వకంగా భువనగిరిలో రెవెన్యూ కార్యాలయం పురాతనమైన కాలందే భువనగిరిలో నూతనంగా భవనానికి ఎమ్మార్వో ఆఫీస్ కి నిధులు కేటాయించాలని వినత పత్రం అందజేసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్.

# ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

**- జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి రవికుమార్.**





కామేపల్లి జనసముద్రం ఆగస్టు 31 : పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు ఇప్పటినుండే కృషి చేయాలని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి కేశవపట్నం రవి కుమార్ విజ్ఞప్తి చేశారు. శనివారం మండలంలోని గోవింద్రాల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా బేస్లైన్ పరీక్ష రిపోర్ట్ లను పాఠశాల రికార్డులను పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి పబ్లిక్ పరీక్షలో ఉత్తమ ఫలితాల సాధనకు పలు సూచనలు చేసారు. విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని అందుకు వినియోగిస్తున్న పదార్థాల నాణ్యతను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేసారు. సిబ్బంది సమావేశము ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి టీచింగ్ డైరీలు, అటెండన్స్ మోనిటరింగ్ కు అనుసరిస్తున్న పద్ధతులను అడిగి తెలుసుకున్నారు. నవంబర్ 19 న జరగనున్న నేషనల్ అచీవ్మెంట్ సర్వే ప్రాధాన్యతను వివరించి – 6 మరియు 9 తరగతుల విద్యార్థులు ఉత్తమ ప్రదర్శనకు అనుసరించవలసిన వ్యూహాలపై చర్చించారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుగ్గినేని నరసింహారావు మరియు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# వెంకిర్యాల శ్రీ లక్ష్మీనారాయణ స్వామి సన్నిధానంలో అన్న ప్రసాద వితరణ





యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.31,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి సన్నిధానంలో శనివారం రోజున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించిన వారు వెంకిర్యాల గ్రామ నివాసులు బత్తిని చంద్రయ్య గౌడ్ అండాలు ధనమ్మ వారి కూతురు శ్రుతి నిర్వహించినారు.వారిని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ కసిరెడ్డి ఇందిరా నారాయణ శాలువాతో సన్మానించి వారికి స్వామివారి మెమెంటో అందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చెరుకు అచ్చయ్య గౌడ్,ఇటుకాల శంకరయ్య, చెరుకు బాలరాజు గౌడ్,కూనోజు లక్ష్మీనారాయణ,భూర్గుపల్లి నర్సింహ,చింతల సురెందర్,నశభోయిన ప్రసాద్,కూనోజు ఉప్పలాచారి,ఈ ఓ నరెందర్ రెడ్డి,ఆరె నర్సింహ,జంగం మహేష్,ముద్దగోని మిల్లెట్,మెరుగు మల్లయ్య,బత్తిని లక్ష్మయ్య గౌడ్,వట్టిపల్లి కుమార్,నర్సింగ్ రావు,బద్రి,సాయిలు,ముద్దగోని మల్లెష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత మొక్కను పెంచుతున్న వ్యక్తి అరెస్టు




జనసముద్రం దినపత్రిక ప్రతినిధి, ఆగస్టు 31, మంచిర్యాల జిల్లా తాండూరు మండలం లోని బోయపల్లి గ్రామ సమీపంలో జాతీయ రహదారి ప్రక్కన నిషేధిత గంజాయి మొక్కను పెంచుతున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. పూర్తి వివరాల్లోకి వెళితే ధాబా నిర్వహిస్తున్న భటేశ్వర్ రాయ్ 40 సంవత్సరాల వయసు,బీహార్ నుండి బతుకుదెరువు కోసం వచ్చి ప్రస్తుత నివాసం బోయపల్లి సమీపంలో హోటల్ దాబా నిర్వహిస్తున్నాడు. తన ఇంటి పరిసర ప్రాంతాల్లో పెరటి తోటలో ఒక గంజాయి మొక్క మరియు 44 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నమ్మదగిన సమాచారం అందడంతో తనిఖీ చేసి అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామన్నారు. గంజాయి పండించడం, రవాణా చేయడం, గంజాయి సేవించడం నేరం గంజాయి

ఎక్కడైనా విక్రయిస్తున్నట్లు, పెంచుతున్నట్లు సమాచారం తెలిస్తే పోలీసు వారికి తెలియజేయాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# పదవీ విరమణ పొందిన గురుకుల ఫిజికల్ డైరెక్టర్ దూస వీరేశం



కరీంనగర్(జనసముద్రం న్యూస్): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభా కేంద్రం సిఓఈ అలుగునూర్ నందు నేడు పదవీ విరమణ పొందిన దూస వీరేశం వ్యాయామ ఉపాధ్యాయులు. వీరు గ్రేడ్ వన్ ఫిజికల్ డైరెక్టర్ గా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలు సంస్థలో 34 ఏళ్లుగా సర్వీస్ అందించారు ఈయన 34 ఏళ్ల ఉద్యోగ ప్రస్థానంలో ఎంతోమంది విద్యార్థులు వివిధ ఉన్నత పదవులలో విదేశాలలో కూడా స్థిరపడి నివసిస్తున్నారు వీరిలో చాలామంది వ్యాయామ ఉపాధ్యాయులుగా మరియు టీచర్స్ గా అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా ఇంటర్నేషనల్ లెవెల్ లో మెజీషియన్స్ గా రాజకీయ నాయకులుగా మెంబర్ అఫ్ పార్లమెంటుగా వివిధ స్థానాల్లో నిలిచారు. వీరిని, వీరి కుటుంబాన్ని జోనల్ ఆఫీసర్ శ్రీమతి ప్రత్యూష గారు, సివోఇ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది మరియు వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ లు, పూర్వ విద్యార్థులు స్థానిక విద్యార్థులు, పాల్గొని సన్మానించారు.



# నూతన జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసిన తపస్ బృందం.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 31 మానుకోట నూతన జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వి. రాజేశ్వర్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంజిరాల నాగరాజు గుడిబోయిన గోపికృష్ణ, మరియు లునావత్ మాంజి, కందగట్ల వెంకటేశ్వర్లు, కొలిశెట్టి నాగేశ్వరరావు, జంపాల సోమయ్య మొదలగువారు పాల్గొన్నారు.

# ఈదురు గాలులు ఉన్నాయి తస్మా జాగ్రత్త

జన సముద్రం ప్రతినిధి, ఆగస్టు 31, కొమరం భీం జిల్లా తిర్యాని మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచనల మేరకు శనివారం, ఆదివారం రాత్రి ఈదురు గాలులతో కూడిన అత్యధిక వర్ష పాతం నమోదు అయినందున , ప్రజలు ఇంటి వద్దనుండి అత్యవసర పరిస్తితులలో తప్ప బయటకు వెళ్లకూడదని వాగులు దాటడము, వంతెనలపైనుండి నీతిప్రవాహము ఉన్నచోట వంతెనలు దాటే సాహసము చేయకూడదని, అత్యవసర పరిస్తితులలో తహశీల్దారు కార్యాలయలో కంట్రోల్ రూమ్ నంబర్ 7382665681 9676222991 లకు సంప్రదించగలరని ఒక ప్రకటనలో తెలిపారు.

# డిండి ఆయకట్టు రైతులకు పూర్తిస్థాయిలో నీరు అందిస్తాం

**– దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్**

జనసముద్రం ఆగస్టు 31: డిండి :- నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని డిండి ప్రాజెక్టు కింద ఆయకట్టు పరిధిలో సాగవుతున్న వరి పంటలకు పంటకాలం పూర్తయ్యే వరకు సాగునీటిని అందిస్తామని,రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ శనివారం తెలిపారు.డిండి ప్రాజెక్టులో



నీటిమట్టం తగ్గిన విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు నీటిపారుదల శాఖ మంత్రికి తెలియజేసినట్లుగా తక్షణమే స్పందించి,కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా డిండి ప్రాజెక్టును పూర్తిస్థాయిలో నింపి పంటలు ఎండిపోకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించినందుకు ముఖ్యమంత్రి మరియు నీటిపారుల శాఖ మంత్రి కి నేనావత్ బాలు నాయక్ డిండి ఆయకట్టు రైతాంగం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రాజెక్ట్ నీటి విషయమై ఆందోళన చెందుతున్న తరుణంలో భరోసా కల్పించినందుకు గాను ఆయకట్టు రైతాంగం,ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష

యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.31,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి:- గణేష్ నవరాత్రి ఉత్సవ ఏర్పాట్లను దిగ్విజయంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టరేట్లో గణేష్ నవరాత్రి ఉత్సవ ఏర్పాట్లను ఆయన డిసిపి రాజేష్



చంద్ర,అదనపు కలెక్టర్లు కే.గంగాధర్,పి.బెన్ షాలోమ్ లతో కలిసి సమీక్షించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని,భక్తులకు,ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బందులు కలగవద్దన్నారు.

# బస్వాపురం ప్రాజెక్టు తక్షణమే పూర్తి చేసి సాగునీరు అందించాలి

**– నిర్వాసితులందరికీ వెంటనే డబ్బులు విడుదల చేయాలి**

**– సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్**




యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.31,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లాలోని 10 మండలాల్లో 1.88 లక్షల ఎకరాల భూమికి సాగునీరు అందించే బస్వాపురం రిజర్వాయర్ ను తక్షణమే పూర్తి చేయాలని,నిర్వాసితులందరికీ వెంటనే డబ్బులు విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.శనివారం స్థానిక సుందరయ్య భవన్,భువనగిరిలోని సిపిఎం భువనగిరి మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి వర్గ సభ్యురాలు కొండమడుగు నాగమణి అధ్యక్షతన జరగక సమావేశంలో ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ తీవ్ర వర్షాభావ,కరువు పీడిత ప్రాంతమైన యాదాద్రి భువనగిరి జిల్లాను సస్యశ్యామలం చేయడానికి గత పాలకులు 11.39 టీఎంసీల సామర్థ్యంతో నిర్మిస్తున్న బస్వాపురం రిజర్వాయర్ ఏళ్ల గడుస్తున్నా ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. ప్రజలందరికీ సాగునీరు అందించడానికి తమ భూములను,ఊర్లను,ఆస్తులను సర్వం కోల్పోతూ ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన నిర్వాసితులకు ఎందుకు పరిహారము చెల్లించి పునరవాసం కల్పించడం లేదని అన్నారు.ఒక తిమ్మాపురం గ్రామంలో 2230 ఎకరాల భూమికి 1760 ఎకరాల భూమి ముంపుకు గురవుతుంటే వారికి ఇవ్వవలసిన రూ.162 కోట్ల రూపాయలు ఎందుకు రైతులకు చెల్లించడం లేదని ఆవేదన వెలిబుచ్చారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకు పరిమితం కాకుండా నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించి,ప్రాజెక్టు నిర్మాణానికి సరిపడా బడ్జెట్ ను విడుదలచేసి,కాలువలను మొత్తం పూర్తిచేయాలని అన్నారు.మండలం నుండి కాలువ పోయే ప్రతి గ్రామంలో డిస్ట్రిబ్యూటర్ మరియు మైనర్ కాలువలను నిర్మించి ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రాజెక్టును పూర్తిస్థాయిలో నిర్మాణం కోసం,నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం రానున్న కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కొనసాగిస్తామని నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ,మండల కార్యదర్శి వర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య,ఏదునూరి మల్లేశం,కొండా అశోక్,మండల కమిటీ సభ్యులు సిలివేరి ఎల్లయ్య,పాండాల మైసయ్య, మోటెఎల్లయ్య, అబ్దుల్లాపురం వెంకటేష్, కొండాపురం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఐఎఫ్టియు ఒకటి రెండు తేదీ పూణేలో జరిగే ఆలిండియా మహాసభలను జయప్రదం చేయండి.




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఆగస్టు 31: 8 ఆల్ ఇండియా మహాసభలకు బయలుదేరిన ఐఎఫ్టియు మహబూబాబాద్ బృందం. సెప్టెంబర్ రేపు 1, 2 తేదీ పూనేలో జరిగే భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు జాతీయ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ అందులో భాగంగా మహాసభకు కదం తొక్కిన ఐఎఫ్టియు మహబూబాబాద్ జిల్లా బృందం. ఈ సందర్భంగా ఐఎఫ్టియు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.కె మదర్, ఐఎఫ్టియు నాయకులు రామ్ సింగ్ లు మాట్లాడుతూ.... దేశం లో 3వ సారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబించడంలో ముందిగా వ్యవహరిస్తున్నారని ప్రభుత్వ రంగ పరిశ్రమలను ఇప్పటికే కార్పొరేటు శక్తులకు అప్పగించి శ్రామిక వర్గాన్ని కోలుకోలేని దెబ్బతీశారని కార్పొరేట్లాకి ఎర్ర తివాచి పరుస్తూ కార్మికులను బానిసలుగా మర్చే పెద్ద ప్రయత్నం జరుగుతుందని పురోగమనం వైపు ఉండాల్సిన అభివృద్ధిని తిరోగమనం వైపు నడిపిస్తూ శ్రామికుల శ్రమ ను పెట్టుబడిదారులు మరింత దోచుకునే విధంగా నూతన చట్టాలను తయారు చేశారని రాష్ట్రంలో కాంటాక్ట్ కార్మికులను, అసంఘటిత కార్మికులను పట్టించుకున్న నాధుడే లేడని కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన చట్టాలకు వత్తాసు పలుకుతూ కార్మిక వర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వం నీరుగారుస్తుందని కేంద్ర, రాష్ట్ర కార్మిక వ్యతిరేక విధానాలపై శ్రామిక వర్గం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందులో భాగంగానే పూణే నగరంలో జరిగే 8వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంబాబు, దుర్గ ప్రసాద్, సారయ్య, శ్రీరాములు, స్వరూప, బయమ్మ, నసీర్, వెంకన్న, ఉపేందర్, సరిత, లింగయ్య, గుండె శ్రీను, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి


**– కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు 7995074803**

**– జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లాప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 31 మహబూబాబాద్ జిల్లా శనివారం సాయంత్రం కలెక్టరేట్ మీనీ సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని మండలాల తహసిల్దార్స్ , మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సంబంధిత పోలీస్ ,ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్, సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో (51) వరద ప్రభావిత సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించామని, ఆ చోట్లు , స్థానిక సంబంధిత సిబ్బంది గుర్తించిన ప్రదేశాలను చెరువులు, కుంటలు, వాగుల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకుంటూ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని అధికారులు హెడ్ క్వార్టర్స్ మైంటైన్ చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ నెంబర్ 7995074803
ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కంట్రోల్ రూమ్ లో (24) గంటలు నాలుగు షిఫ్టులలో సిబ్బంది అందుబాటులో ఉంటారని, భారీ వర్షాల కారణంగా ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన ఈ నెంబర్లో సంప్రదించాలని కలెక్టర్ కోరారు, ప్రతినిత్యం ఇరిగేషన్, ఆర్ అండ్ బి ,పోలీస్ ,రెవెన్యూ, పంచాయతీరాజ్ , మున్సిపల్ అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో కలిసి పనిచేసి భారీ వర్షాల కారణంగా ఎలాంటి ఆస్తి, ప్రాణ ,నష్టం జరగకుండా చూసుకోవాలని సూచించారు.

# కొనసాగుతున్న ప్రైవేట్ ఆసుపత్రుల తనిఖీలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 31: సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసరం శనివారం మహబూబాబాద్ లోని పలు ప్రైవేట్ హాస్పిటల్ లను ప్రోగ్రాం అధికారులు సందర్శించడం జరిగిందని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మురళిదర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులలో జ్వరాలు నమోదవుతున్న తీరు, అందులో ఎంతమందికి అడ్మిషన్ అవసరమవుతుందని, ప్లేట్లెట్ల సంఖ్య లక్ష లోపు ఉన్నవారి వివరాలు అదేవిధంగా వ్యాధి నిర్ధారణ పరీక్షల తీరును సంబందిత అధికారులు సమీక్షించి పరిశీలించారు. ర్యాపిడ్ కిట్ లో పాజిటివ్ వచ్చినట్లయితే వారి నమూనాలను తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ కు పంపించాలని అలాగే ప్రతిరోజు ఇన్ పేషెంట్ సదుపాయమున్న ఆసుపత్రుల యజమాన్యాలు నిర్ణీత ప్రొఫార్మాలో వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఆసుపత్రుల్లో అడ్మిషన్ లో ఉన్న పేషెంట్లను ప్రోగ్రాం అధికారుల బృందం పరిశీలించారు. రక్త పరీక్షల మరియు ఆసుపత్రులలో, పరీక్షలకు సంబంధించిన ఫీజు వివరాలను, స్థానిక భాషలో ఆసుపత్రి ఆవరణలో అందరికీ కనిపించే విదముగా ప్రదర్శించాలన్నారు. మరియు హాస్పిటల్స్ కి వస్తున్న డాక్టర్ల కన్సల్టేషన్ వివరాలను అందరికీ కనపడే విధంగా, సూచిక బోర్డ్స్ ఏర్పాటు చేయాలని, హాస్పిటల్ రిజిస్ట్రేషన్ లేని వారికి, నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం, చట్టరీత్యా చర్య తీసుకోబడుతుందని ఆయన తెలిపారు. ఇట్టి తనిఖీలో ప్రోగ్రాం అదికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, హెల్త్ ఎడ్యుకేటర్స్, కె.వి రాజు, పురుషోత్తమ్ సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షం.. నీట మునిగిన పొలాలు!

పల్నాడు జిల్లాలో వర్షం దంచికొడుతోంది. రెండు రోజులుగా ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభించిపోయింది. శుక్రవారం సాయంత్రం నుంచి మొదలైన వర్షం శనివారానికి తీవ్ర రూపం దాల్చడంతో పాఠశాలలకు కలెక్టర్ అరుణ్ సెలవు ప్రకటించారు. వర్షపు నీటి ఉధృతికి జిల్లాలోని అనేక మండలాల్లో వేలాది ఎకరాల్లో పంట నీట మునిగింది. వాగులు, చెరువులు సమీప పొలాల్లో అడుగు మేర వర్షపు నీరు ప్రవహిస్తోంది.

# శిక్షణ పూర్తయిన ప్రతి మహిళ ఆర్థిక అభివృద్ధి సాధించాలి..

**– కుట్టు శిక్షణ నేర్చుకున్న స్వశక్తి మహిళలకు బై రైడ్ డైరెక్టర్ రామారావు చేతుల మీదుగా సర్టిఫికెట్ల పంపిణీ..**



చిగురుమామిడి జనసముద్రం న్యూస్ ఆగస్టు 31: వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణ నేర్చుకున్న మహిళలు భవిష్యత్తులో మరింత ఆర్థిక అభివృద్ధి సాధించాలని బైరైడ్ డైరెక్టర్ రామారావు పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో బైరైడ్ వారి సహకారంతో టైలరింగ్,ఫ్యాషన్ డిజైనింగ్ లో 45రోజులపాటు శిక్షణ పూర్తి చేసుకున్న శివశక్తి మహిళలకు సర్టిఫికెట్స్ ను బైరాయిడ్ డైరెక్టర్ రామారావు చేతుల శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఈ 45రోజుల శిక్షణ కార్యక్రమంలో ప్రతి ఒక్క మహిళ కూడా నేర్చుకున్న అల్లికలు కుట్లు,బోట్ నెక్ రౌండ్ నెక్ మొదలైన వాటిని మార్కెట్లో ప్రస్తుతం డిమాండ్ ఉన్న బ్లౌజ్ డిజైన్స్ ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్పించడం జరిగిందన్నారు. వారు నేర్చుకున్న వాటిని జన వికాస కార్యాలయంలో డిస్ ప్లే చేశారు. అలాగే ప్రతి ఒక్క మహిళ కూడా శిక్షణా అనంతరం ఆర్థిక స్వాలంబన సాధించాలని తెలిపారు. యూనియన్ బ్యాంక్ మేనేజర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ సర్టిఫికెట్స్ తీసుకున్న మహిళలకు జెఎల్ జి గ్రూపుల ద్వారా వారు షాప్స్ పెట్టుకోవాలని తెలిపార. జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళ ఒక వ్యాపారవేత్తగా ఎదగాలి వీరికి స్కూల్ యూనిఫామ్స్,ప్రైవేట్ కంపెనీల నుండి వచ్చే ఆర్డర్స్ ఇప్పించడం జరుగుతుందన్నారు. వీరు ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ నిర్మల,జన వికాస కోఆర్డినేటర్ పేసరి రాజు,జనవికాస మాస్టర్ గందె మనిషా జనవికాస కోఆర్డినేటర్ సంతోష్ రెడ్డి, 50మంది శివశక్తి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన విప్ బీర్ల ఐలయ్య



జన సముద్రం జిల్లా ప్రతినిధి: టిటిడి తరహాలో యదగిరిగుట్టలో టెంపుల్ బోర్డు ఏర్పాటు చేస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శనివారం రోజు యదగిరిగుట్ట లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ. టిటిడి తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. టిటిడి అనుసరించిన తరహాలోనే యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ద్వారా స్వయం ప్రతిపత్తి, విధి విధానాలు ఉండేలా అవసరమైతే చట్ట సవరణ చేయడం ద్వారా యాదగిరిగుట్ట ఆలయం అభివృద్ధి జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. యాదగిరిగుట్ట అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించి ఆలయ అభివృద్ధికి కృషి చేయడం అదృష్టంగా బావిస్తున్నామన్నారు. దీంతోపాటు యాదగిరిగుట్ట ఆలయ రాజగోపురానికి బంగారు తాపడం పనులను ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో యాదాద్రి ఆలయ అభివృద్ధి పనులు చాలా వరకు అర్థవంతరంగా నిలిచిపోయిన పనులను పూర్తి చేయాలని,ఇప్పటి వరకు జరిగిన పనులపై నివేదికను అందించాలని ఆదేశించడం శుభ పరిణామం అన్నారు. టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి కూడా ఆలేరు నియోజకవర్గం ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. టూరిజం లో భాగంగా యాదగిరిగుట్టలో అన్ని సౌకర్యాలు, అహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడానికి టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి కూడా కృషి చేస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత యాదగిరిగుట్టలో సీఎం రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఎండోమెంట్ మినిస్టర్ కొండా సురేఖ గారి నాయకత్వంలో ఇప్పటికీ పూర్వ వైభవం కోసం అనేక అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు.

# భూ భకాసురులపై చర్యలేవి... ?

**– ఫిర్యాదులు అందజేసినప్పటికినీ విచారణలో జాప్యమెందుకు... ?**






జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 31 ఆగస్టు కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం లో గల ప్రముఖ వ్యాపార కేంద్రమైన జమ్మికుంట (పెసరబండ) లో భూభాకాసురులు విచ్చలవిడిగా తయారయ్యారని ఈ విషయము చర్చనీయాంశంగా మారింది. సర్వేనెంబర్ 887 లో ప్రభుత్వ భూమి విచ్చలవిడిగా కబ్జాలకు గురైన విషయం పై రాతపూర్వకంగా కమిషనర్ ఆఫ్ పోలీస్ (సి.పి) అభిషేక్ మహంతికి ఫిర్యాదులు అందజేసినప్పటికినీ విచారణలో జాప్యం చేస్తున్నారని ఫిర్యాదుదారులు తెలంగాణ రాష్ట్ర సీనియర్ మహిళా సామాజిక కార్యకర్త రాం.పద్మ వాపోతున్నారు. సర్వేనెంబర్ 887 లో రిపోర్టర్ ముసుగులో జమ్మికుంట పట్టణానికి చెందిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ నర్సిని శ్రీనివాస్ (అవివాహితుడు) ఒంటరి పురుషుడు తనకున్న పలుకుబడితో భూకబ్జాలకు పాల్పడిన విషయం పై పలు దఫాలుగా సిపి కరీంనగర్ కు ఫిర్యాదులు అందజేయడం జరిగింది. జమ్మికుంట మున్సిపల్ ఆవాస ప్రాంతంలో గల ఓ మాయలేడి సదరు ఆంధ్రజ్యోతి రిపోర్టర్ తో అక్రమ సహజీవనం చేస్తున్న విషయం తెలిసిందే. దీనిపై జమ్మికుంట (టౌన్) సి.ఐ.పోలీస్ శాఖకు ఫిర్యాదులు కూడా అందాయి. ఇచ్చిన ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం కనబరుస్తున్నారని ఫిర్యాదుదారులు రాం.పద్మ మాట్లాడుతూ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హైడ్రా పేరుతో భూకబ్జా దారులపై చర్యలు తీసుకుంటున్న క్రమంలో జమ్మికుంట మున్సిపల్ ఆవాస ప్రాంతంలోని ప్రభుత్వ భూముల పై దృష్టి కేంద్రీకరించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని స్వీకరించాలని కోరారు. హుజురాబాద్ ఆర్.డి.ఓ, జమ్మికుంట తహాసిల్దార్ మరియు జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ లకు పలు దఫాలుగా ఫిర్యాదులు అందాయని తెలిపారు. ఈ అక్రమ సహజీవనం (వ్యభిచారము) విషయంపై హుజురాబాద్ నియోజకవర్గం లోనే విచ్చలవిడిగా చర్చనీయాంశంగా మారింది. మాయలేడి తన భర్త (ఢీకొండ వెంకటేశం) నుండి చట్టపరంగా ఎలాంటి విడాకులు తీసుకోకుండా ఆంధ్రజ్యోతి రిపోర్టర్ నర్సిని శ్రీనివాస్ తో సహజీవనం చేయడం మహిళా లోకాన్నే కించపరిచే విధంగా ఉంది. వ్యభిచారం కింద పరిగణించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం తగువిధంగా ఆంధ్రజ్యోతి రిపోర్టర్ "నర్సిని శ్రీనివాస్" మరియు "మాయలేడి" పై క్రిమినల్ చర్యలు గైకొనాలని రాం. పద్మ "డిమాండ్" చేశారు.

## నేత్రపర్వంగా శివ నాగుల విగ్రహ ప్రతిష్టాపన




శ్రీ శివనాగుల విగ్రహ ప్రతిష్టాపన హోమ యజ్ఞ కార్యక్రమములు జరుగును
తేది : 30-08-2024 శుక్రవారం రోజునుండి 31-08-2024 వరకు పూజ హోమ యజ్ఞ కార్యక్రమములు జరుపబడును.
పూజా కార్యక్రమ వివరములు
విగ్రహ దాతలు

జన్నారం మండల విలేఖరి, జన సముద్రం న్యూస్, ఆగస్టు 31: జన్నారం మండలంలోని పోన్కల్ గ్రామ శివారులో శివనాగుల వివిధ ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా జరిగింది. శనివారం ఉదయం గ్రామ శివారులో శివనాగుల విగ్రహాన్ని వేద పండితులు వేదమంత్రోచ్చారణ మధ్య ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పలువురు దంపతులు ఆ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పలు ప్రాంతాల నుండి భక్తులు, ప్రజలు తరలివచ్చి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహిళా జర్నలిస్ట్ లకు రక్షణ ఏది


**– ఇందిరమ్మ రాజ్యంలో మహిళలలు చిన్న చూపు**

**– నారాయణఖేడ్ నియోజకవర్గ కంగ్టి మండల్ సోషల్ మీడియా సుతే సిద్దు**



జనసముద్రం న్యూస్ ఆగస్టు 31 ప్రతినిధి కంగ్టి:- నిర్వహణలో ఉన్న జర్నలిస్ట్ లపై దాడి చేయుటం ఎంతవరకు సమన్యసమని అని మండ పడ్డారు. కాంగ్రెస్ పాలనలో మహిళా జర్నలిస్టులకే రక్షణ లేకపోతే ఎలా అని హెగ్దేవా చేశారు. మీడియా కవరేజ్ లో భాగంగా ఇద్దరు మహిళ జర్నలిస్ట్ లు కొండారెడ్డి పల్లెలలో రైతులకు రుణమాఫీ జరిగిందా అని తెలుసుకోవటానికి వెళితే... కాంగ్రెస్ నాయకులు దాడి చేయటమేమిటనీ ప్రశ్నించారు. ఆడపిల్లలని కూడా చూడకుండా అసభ్యంగా ప్రవర్తించి వాళ్లకు అవమానం చేయటం ఎంత హేయమని ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి చిత్తశు ద్ధి ఉంటే... రుణమాఫీ వంద శాతం రుణమాఫీ చేస్తేఎందుకు భయం అన్నారు. మహిళా జర్నలిస్టులపై దాడి చేసిన గుండాలపైన వెంటనే కేసులు నమోదు చేసి వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో సాధారణ కౌన్సిల్ సమావేశం



యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు. 31,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో సాధారణ కౌన్సిల్ సమావేశం మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు కమిషనర్ రామానుజుల రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎజెండాలో పొందుపరిచిన ప్రజలకు,వార్డులకు సంబంధించిన 15 అంశాలను చర్చించి అన్ని అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు,వివిధ శాఖల అధికారులు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన యూత్ ,, గ్రామస్తులు,,



ఖానాపూర్ నియోజకవర్గం (జన సముద్రం న్యూస్) ఆగస్టు 31 జన్నారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి ఆ గ్రామ ప్రజలు జనతా యూత్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 3000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ గుండా సురేష్ ఇంటివల్ల అనారోగ్యంతో మృతి చెందాడు ఆ కుటుంబానికి తిమ్మాపూర్ గ్రామ ప్రజలు జనతా యూత్ ఆధ్వర్యంలో సహాయం అందించారు ఈ సందర్భంగా జనతా యూత్ అధ్యక్షుడు నీలం శేఖర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలను ఆదుకోవడంలో తమ యూత్ ఎప్పుడు ముందుంటుందని కొనియాడారు కార్యక్రమంలో జనత యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి




ఆగస్ట్ 31: జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట్ మండలం మెదక్ జిల్లా: వినాయక మండపాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ నారాయణ సూచించారు. శనివారం మండల పరిధి గజగట్లపల్లి గ్రామంలో సీసీ కెమెరాల వినియోగంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా వినాయకచవితి వేడుకలను నిర్వహించుకోవాలన్నారు. వినాయకులు పెట్టేవారు పోలీస్ పారిమిషన్ తీసుకోవాలన్నారు. ఏరోజు అయితే వినాయక నిమజ్జనం చేస్తారో అట్టి తరికు పోలీస్ వారికి తెలియజేయాలి. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ, అందులో రికార్డు కావడం లేదని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకెళ్లగా, అధికారులతో మాట్లాడి వాటిని సరిచేస్తానని అన్నారు.

### ప్రమాద ఘటనలపై స్పందించిన వైఎస్ జగన్

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రంలో కుండపోత వర్షాలతో ప్రజలు వణికిపోతున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా అనేక మంది ప్రాణాలు కోల్పోవడంపై వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు జగన్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ.. వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# మానుకోట జిల్లాలో నూతన హాస్పిటల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన

**– మహబూబాబాద్ జిల్లా వైద్య & ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ఆగస్టు 31 మానుకోట జిల్లా మున్సిపాలిటీ కేంద్రంలో తహసిల్దార్ ఆఫీస్ ఎదురుగా లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షేపర్డ్ చారిటబుల్ ట్రస్ట్ & బేరా సొసైటీ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ చైర్మన్ రొయ్యూరు సురేష్, లయన్స్ క్లబ్ హైదరాబాద్ జాయింట్ సెక్రెటరీ దారావత్ రెడ్డి నాయక్ ఆధ్వర్యంలో శ్రీ సత్య లయన్స్ హాస్పిటల్ ను వైద్య & ఆరోగ్యశాఖ అధికారి మురళీధర్ ప్రారంభించారు. ఈ శ్రీ సత్య లయన్స్ హాస్పిటల్ నందు ఉచిత కంటి పరీక్షలు, ఉచిత ఆపరేషన్లు చేస్తారు. డాక్టర్ రెడ్డి నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ లో ఇంత గొప్ప హాస్పిటల్ ప్రారంభోత్సవంకి విచ్చేసిన డీఎంహెచ్ఓ మురళీధర్ సార్ కి ధన్యవాదాలు. మేము లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షేపర్డ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రొయ్యూరు సురేష్ సార్ సహకారంతో ఈ హాస్పిటల్ ప్రారంభిస్తున్నాను. మా హాస్పిటల్ నందు ప్రముఖ కంటి వైద్య నిపుణురాలు పల్లవి ఎమ్.ఎస్ ఆప్తాల్ వారు ఆపరేషన్ చేస్తారు. మహబూబాబాద్ జిల్లాలో ఇలాంటి గొప్ప అవకాశం నాకు కలిగించిన భగవంతుణ్ణి, ప్రజలకు రుణబడి ఉంటాను. మహబూబాబాద్ జిల్లా గిరిజన జిల్లా కావడంతో నేను గిరిజన బిడ్డగా మహబూబాద్ జిల్లా ప్రజలకు సేవ చేసే భాగ్యం భాగ్యం దొరికింది. మహబూబాబాద్ జిల్లా పేద ప్రజలకు సేవ చేయాలి అనే ఏకైక దృక్పధంతో మానుకోట జిల్లాలో ఉచిత కంటి ఆపరేషన్, ఉచిత ట్రీట్మెంట్ ఇయ్యడానికి మా లయన్స్ క్లబ్, బేరా సొసైటీ ఎప్పుడు ముందుంటుంది. మహబూబాబాద్ జిల్లాలో ఇప్పటివరకు కంటి శస్త్ర చికిత్సలు చేసే డాక్టర్లు లేక ఖమ్మం, హైదరాబాద్, వరంగల్ లాంటి ప్రముఖ పట్టణాలకి పేదవారు వెళుతుంటే వారికి డబ్బులు లేక ఇబ్బంది పడేవారు. మేము ఈ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత సేవలు పేద వారికి చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటాను. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైద్య & ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్, లంబాడి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జాదవ్ రాజ్ కుమార్ నాయక్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మహబూబాద్ ప్రముఖ డాక్టర్ జగదీశ్వర్, గోర్ సేన నాయకులు హాట్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పద్మం ప్రవీణ్ కుమార్, సేవలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సేవాలాల్ వెంకన్న నాయక్, సేవలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోత్ నందులాల్ నాయక్, హోలియా నాయక్, ప్రముఖ వైద్యులు మాలోతు రవీందర్ నాయక్, సేవాలాల్ సేన మానుకోట పట్టణ అధ్యక్షులు ధారావత్ శీను నాయక్, గోరు సేన నాయకులు రవీందర్, సురేష్, బాలు నాయక్ మోహన్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## సంచార జాతులము రిజర్వేషన్ కై ఐక్యంగా పోరాడుదాం పింగ్రాల రాందాసు టి పి సి సి ఓ బి సి స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 31 మహబూబబాద్ జిల్లా లో టౌన్ పరిధిలో భారత దేశ విముక్తి సంచార జాతుల 72 వ స్వతంత్ర దినోత్సవం వేడుకను పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పింగ్రాల రాందాసు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 77 సంవత్సరాల అవుతున్న భారత దేశంలో విద్యా, పరంగా సామాజిక, పరంగా ఆర్థికపరంగా, అత్యంత వెనుకబడిన కులాలు ఏమైనా ఉన్నాయంటే బీసీ ఏ లో రాష్ట్రంలో వెనుకబడిన కులాలు సంచార జాతుల అని గత పది సంవత్సరాలు రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ కేంద్రంలో బిజెపి పార్టీ ఈ జాతులను పూర్తిగా విస్మరించిన, 1871 బ్రిటిష్ గవర్నమెంట్ ఉంచబడిన డీనోటైఫైట్ ట్రైప్స్ క్రిమినల్ యాక్ట్ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదే, అదే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడే ఈ కులాల పైన ఒక అధ్యయనం చేసిందని మళ్లీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కులాల పైన ఒక అధ్యయనం చేసి ఈ సంచార జాతుల్లో ఉన్న కులాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు ఒక డీఎన్టి హాస్టల్ ఏర్పాటు చేసి వీరిని ఆదుకోవాలని మాట్లాడడం జరిగింది. మందుల కుల సంఘం ఆఫీసులో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ స్వర్ణపు సోమయ్య వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంపంగి రామచంద్ర, డిసిసి అధికార ప్రతినిధి ఆరెంద్రా వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాందాస్, ఒడ్డెర సంగం జాతీయ నాయకులు గుంజే హన్మంతు, ఒడ్డెరే సంగం జిల్లా నాయకులు వల్లపు రాందాసు, మందుల కుల సంగం, నాయకులు, ఉప్పలయ్యా, గోపి, వాడపల్లి, రవి, పెంద్ర రామ్ ప్రసాద్ కుమార్, బద్రి, అంకుష్, అజయ్, తదితరులు పాల్గొన్నారు

# జన్నారం యువకుడి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**– మన జన్నారం రెడ్ వాట్సప్ గ్రూపులో ఖానాపూర్ ఎస్టి ఎమ్మెల్యే, పై మండల నాయకుల పై జన్నారం మండల నాయకులపై అనవసర మాటలు**



ఖానాపూర్ నియోజకవర్గం, (జనసముద్రం న్యూస్) ఆగస్టు 31 ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఖానాపూర్ ఎస్టీ నియోజకవర్గంలోని జన్నారం మండలం, కీష్టాపూర్ గ్రామానికి చెందిన మూగల వెంకటేష్ అనే యువకుడు గురువారం మన జన్నారం రెడ్ వాట్సాప్ గ్రూపులలో కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ పై వ్యక్తిగత దూషణలు చేస్తూ, జన్నారం మండల మార్కెట్ కమిటీ చైర్మన్ తదితర సమాచార విషయాల వాట్సాప్ లలో పోస్ట్ చేశాడు, ఈ పోస్టుల మీద కాంగ్రెస్ పార్టీ జన్నారం మండల ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం నాయకుల జన్నారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు మేరకు, మూగల వెంకటేష్ ని జన్నారం పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రాజ వర్ధన్ అదుపులోకి తీసుకొని ఈనెల 29న కెసు నమోదు చేసి విచారించడం జరిగుతుంది. జన్నారం పిఎస్ లో కేసు నమోదు చేయబడిన నిందితులు జాతీయ హ్యూమన్ రైట్స్ కమిషన్ కు ఫిర్యాదు జన్నారం మండలంలోని మన జన్నారం రెడ్ వాట్సప్ గ్రూపులో మార్కెట్ కమిటీ పాలన వర్గంపై అధికార పార్టీపై ప్రశ్నించిన కిష్టాపూర్ మండలానికి చెందిన మూగల వెంకటేష్ గత రెండు రోజుల క్రితం జన్నారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయబడి విచారణ జరుగుతూ ఉండగా, ఆ యువకునికి ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలు విరుగగా కూర్చోబెట్టకుండా సుమారు రెండు గంటలకు పైగా నిలుచునే అధికార పార్టీ నాయకులపైనే మెసేజ్లు పెడతావా అంటూ, బెదిరించాడాన్ని ఆరోపణలతో జాతీయ మానవ హక్కుల కమిషన్కు ప్రముఖ హైకోర్టు న్యాయవాది భత్తుల కార్తిక్ అట్టి అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు చేయగా, జాతీయ మానవ హక్కుల కమిషన్ కేసు నమోదు చేశారు.

# విద్యార్థులకు కంటి పరీక్షలు



చిన్నశంకరంపేట, ఆగస్ట్ 31 జనసముద్రం న్యూస్ మెదక్ జిల్లా మండల పరిధి దరిపల్లి లోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం కంటి పరీక్షలను నిర్వహించారు. 26 మంది విద్యార్థులకు దృష్టిలోపం ఉన్నట్లు కంటి వైద్యుడు మోహన్ చారి తెలిపారు. వారు అద్దాలను వాడాలని సూచించినట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో వైద్యురాలు సంతోష, ఏఎన్ఎం జయంతి, పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని అస్తవ్యస్తంగా మార్చేసిన కాంగ్రెస్ సర్కార్

**- విద్యార్థులు లేరంటూ స్కూళ్లను మూసేసే కుట్ర**
**- పేద మధ్య తరగతి విద్యార్థుల ప్రభుత్వ విద్యకు దూరంచేసే ప్రయత్నం**
**- టీచర్ల నియామకం మౌలిక వసతుల కల్పన నాణ్యమైన ఆహారం అందించటంలో విఫలం**
**- బీఆర్ఎస్ యువజన నాయకులు భక్తు విజయ్ కుమార్**



కరీంనగర్(జనసముద్రం న్యూస్): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాల విద్యను నిర్లక్ష్యం చేస్తుంది అని, విద్యార్థులు లేరన్న కారణంతో ఈ ఏడాది దాదాపుగా 1,864 స్కూళ్లను మూసేసే ప్రయత్నం చేస్తున్నారని వార్తలు వస్తున్నా నేపథ్యంలో.. ఇదే నిజమైతే ఇంతకన్నా ఆందోళన చెందాల్సిన అంశం మరొకటి లేదన్నారు బిఆర్ఎస్ యువజన నాయకులు భక్తు విజయ్ కుమార్. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాల్సిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టకుండా స్కూళ్లను మూసివేయాలని భావిస్తుండటం ఏంటి అని ప్రశ్నించారు. 2024లో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల సంఖ్య అంతకుముందు ఏడాదితో పోల్చుకుంటే దాదాపు 2.4 లక్షలు తగ్గింది. ఇది రాష్ట్ర విద్యారంగానికి ప్రమాద సంకేతమని ఆందోళన వ్యక్తం చేశారు. 8 నెలల కాలంలోనే ప్రభుత్వ విద్యను కాంగ్రెస్ సర్కార్ అస్తవ్యస్తం చేసిందని మండిపడ్డారు. అసలు ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గుతుందో గుర్తించి సమస్యను పరిష్కరించాల్సిన ప్రభుత్వం నిద్రావస్థలో ఉందని హేద్దేవ చేసారు. ప్రధానంగా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టీచర్ల సంఖ్య లేకపోవటంతోనే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు తగ్గుతున్నాయని విజయ్ ఆరోపించారు. రాష్ట్రంలో దాదాపుగా 25 వేల టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెంటనే వాటిని భర్తీ చేయాల్సిన అవసరముందన్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వమే సమస్యలను సృష్టిస్తోందని మండిపడ్డారు. విద్యార్థులు లేరంటూ స్కూళ్లను మూసివేయటం టీచర్లను డిప్యూటేషన్ మీద ఇతర స్కూళ్లకు పంపించటంతో చాలా చోట్ల విద్యార్థులకు ప్రభుత్వవిద్య దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. దీనికి తోడు సరైన మౌలిక వసతులు లేకపోవటం, నాణ్యమైన ఆహారాన్ని అందించకపోవటం, స్కూళ్లలో సంక్షేమ వసతి గృహాల్లో శుభ్రత, భద్రత లేని పరిస్థితి నెలకొనటంతో ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలంటేనే తల్లితండ్రులు భయపడే పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని దుయ్యబట్టారు. గత కొన్ని రోజులుగా గురుకుల స్కూళ్లలో జరుగుతున్న సంఘటనలు, వసతి గృహాల్లో విష ఆహారం, భద్రతలేని పరిస్థితులు, విద్యార్థులు లేరంటూ స్కూళ్లను మూసివేస్తున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ఇది తెలంగాణ సమాజానికి ఎంతమాత్రం మంచిది కాదని అన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించటం ప్రభుత్వం బాధ్యత, ఆ బాధ్యత నుంచి తప్పించుకునేందుకు రేవంత్ సర్కార్ కుంటి సాకులు వెతుక్కుంటుందని విమర్శించారు. కేసీఆర్ గారి పదేళ్ల పాలనలో ప్రభుత్వ విద్యను ప్రోత్సహించేందుకు ఎన్నో కార్యక్రమాలను చేపట్టిన విషయాన్ని ఈ సందర్భంగా విజయ్ గుర్తు చేశారు. గతంలో ఎప్పుడు లేని విధంగా వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలను ప్రారంభించటంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించామన్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో సన్న బియ్యంతో భోజనం పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్, మీడియాన్ని ప్రవేశ పెట్టి ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు వ్యవస్థగతంగా తీసుకోవాల్సిన అన్ని చర్యలపై కేసీఆర్ గారు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. స్కూళ్లలో డ్రాఫౌట్స్ ను నివారించేందుకు బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని కూడా తెచ్చామన్నారు. ఫలితంగానే గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల కోసం పోటీపడే పరిస్థితి వచ్చిందన్నారు.కేసీఆర్ వేసిన బాటను మరింత పటిష్టం చేయాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సోయి లేకుండా ప్రవర్తిస్తోందన్నారు. స్కూళ్లలో విద్యార్థుల ప్రవేశాలు తగ్గిపోవటానికి కారణాలను అన్వేషించి వాటి నివారణపై దృష్టి పెట్టకుండా స్కూళ్లను మూసివేయటమేమిటని ప్రశ్నించారు. అంటే పేద, మధ్య తరగతి విద్యార్థులు చదువుకోవటం రేవంత్ రెడ్డి సర్కార్ కు ఇష్టం లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను సృష్టించి తద్వారా విద్యార్థులు లేరంటూ స్కూళ్లను మూసివేయాలని భావిస్తున్నారా అని విజయ్ నిలదీశారు. అత్యంత ప్రాధాన్యమైన ఈ అంశాన్ని ఇంత నిర్లక్ష్యం చేస్తుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. అసలు విద్యా వ్యవస్థలో ఏం జరుగుతుందో ఈ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేడు. ముఖ్యమంత్రికి విద్యా వ్యవస్థపై పట్టింపు లేదు. అధికారంలోకి వచ్చిన నాటి రాజకీయాలు, డైవర్షన్ టాక్టిక్స్ తప్ప ప్రజల సమస్యలపై ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఈ అంశంపై దృష్టి పెట్టాలని విజయ్ సూచించారు. వెంటనే విద్యాశాఖకు మంత్రిని నియమించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గటానికి కారణాలు, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయటానికి తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేసేందుకు విద్యావేత్తలు, మంత్రులతో కూడిన కమిటీ వేయాలని విజయ్ డిమాండ్ చేశారు

## వర్షాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ.

**- తెలంగాణకు రెండు రోజులపాటు రెడ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ.**





జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 31 ఆగస్టు తెలంగాణ రాష్ట్రంలో రానున్న మరో మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశాలు మెండుగా ఉండడంతో ఈ వర్షాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సిఎస్) శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. వర్షాలు ఎక్కువగా కురిసే జిల్లాల అధికారులు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. విద్యాసంస్థలకు సెలవుల అంశంలో పరిస్థితిని బట్టి ఆయా జిల్లా కలెక్టర్లు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. డ్యాములు, చెరువులు, కుంతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఇరిగేషన్ ప్రాజెక్టుల వద్ద వరద ఉధృతిని ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. జిల్లాలలో పరిస్థితిని ఎప్పటికప్పుడు హైదరాబాద్ హెడ్ క్వార్టర్ కి అప్డేట్ చేయాలని సూచించారు. మరోవైపు తెలంగాణకు రెడ్ అలర్ట్ వాతావరణ శాఖ జారీ చేసింది. మరో రెండు రోజులపాటు ఈ రెడ్ అలర్ట్ ఉంటుందని స్పష్టం చేసింది.

## పదవి విరమణ పొందిన ఉద్యోగులు సమాజ సేవలో భాగస్వామ్యం కావాలి..

**- ఉత్తమ సేవలతోనే ప్రతి ఉద్యోగికి గుర్తింపు...**
**- కార్యదర్శి వెంకటరమణారెడ్డికి ఘనంగా సన్మానం...**



చిగురుమామిడి జనసముద్రం న్యూస్ ఆగస్టు 31: పదవి విరమణ పొందిన ఉద్యోగులు సమాజసేవలో భాగస్వామ్యం కావాలని,ఉద్యోగ విరమణ వృత్తికే కానీ సేవకు కాదని తహసిల్దార్ రమేష్, ఎంపీడీవో ఖాజా మొయినుద్దీన్ లు తెలిపారు. శనివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇనుకొండ వెంకటరమణారెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని మండల పరిషత్ లో అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉత్తమ సేవలతోనే ప్రతి ఉద్యోగి సమాజంలో గుర్తింపు ఉంటుందని,ఉద్యోగ విరమణ ప్రతి ఉద్యోగికి సాధారణమని తెలిపారు. వెంకటరమణారెడ్డి 43సంవత్సరాలుగా ఉద్యోగం చేస్తూ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళ్లాడని పలువురు వారి సేవలను కొనియాడారు. కొత్తపల్లి,రామంచ, చిన్నముల్కనూర్, ఇందుర్తి, నల్లగొండ, చింతకుంట తదితర గ్రామాల్లో గ్రామ కార్యదర్శిగా పనిచేసి అక్కడి ప్రజలను అన్ని రంగాల్లో చైతన్యవంతులను చేసి, అందరూ మనలను పొందారని గుర్తు చేశారు. పదవి విరమణ పొందిన వెంకటరమణారెడ్డి శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో గడపాలని పలువురు ఆకాంక్షించారు. విధి నిర్వహణలో తనకు సహకరించిన ప్రజలందరికీ పేరుపేరునా వెంకటరమణారెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓలు రాజశేఖర్ రెడ్డి, శ్రావణ్ కుమార్,మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్,అందె స్వామి,నాయకులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి,చిట్టుమల్ల శ్రీనివాస్,చిట్టుమల్ల రవీందర్, సాంబారి కొమురయ్య,కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి,శ్రీమూర్తి రమేష్,గోలి బాబు రెడ్డి,సన్నీళ్ల వెంకటేష్,అందే చిన్నస్వామి,పొన్నం శ్రీనివాస్,చింతపుల నాగయ్య, గూడెం లక్ష్మి, ఏపీఎం మట్టెల సంపత్, గ్రామ పంచాయతీల కార్యదర్శులు,పలు గ్రామాల ప్రజలు నాయకులు తదితరులు పాల్గొని శాలువాలు కప్పి మేమెంటోలు అందజేసి ఘనంగాసన్మానించారు.

## "భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...!

**- ప్రజలకు సూచించిన.**
**- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**





జన సముద్రం ఆగస్టు 31 బ్యూరో చీఫ్ టి జి & ఏ పి. ఖమ్మం : రాబోయే రెండు మూడు రోజుల పాటు కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపిందని కావున ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రజలకు సూచించారు. అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేయవద్దని కోరారు. లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలకు కావాల్సిన ఏర్పాట్లను సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలకు ఏదైనా ఇబ్బందులు ఉంటే స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితిని అంచనా వేసి ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పొట్టోల శ్యామ్ గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.31,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన పెద్దింటి భగవంత్ రెడ్డి కుమారుడు లవ కుమార్ రెడ్డి ,స్వాతి రెడ్డి ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లానాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్. ఈ కార్యక్రమంలో మగ్దుంపల్లి ఎంపిటిసి జిట్టా అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో దారి మళ్లింపు



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం, ఆగస్టు 31, శనివారం :- బోనకల్లు ప్రధాన రహదారి నాగులవంచ గ్రామ శివారులో ఉన్న వాగు పై వంతెన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నాగులవంచ గ్రామ శివారులో వాగు ఉదృతంగా ప్రహిస్తున్నందున బోనకల్ ఖమ్మం ప్రధాన రహదారి ట్రాఫిక్ దారి మళ్లించినట్లుగా చింతకాని ఎస్ఐ షేక్ నాగుల్ మీరా ఒక ప్రకటనలో తెలియజేశారు. దాటే సాహసం ఎవరు చేయవద్దని ఆయన తెలియజేశారు.

## ప్రజలు ఇబ్బంది పడుతున్నారు



మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 31: జలమండలి జనరల్ మేనేజర్ వి ఆషోక్ ని సైనిక్ పూరి కార్యాలయము లో కలిసి, దగ్గర దగ్గర గా ఒక సంవత్సరము నుండు భూగర్భ డ్రైనేజీ ప్రపోజల్స్ పిండింగ్లో ఉన్నాయి అని. చాలామంది కాలనీ వాసులు డ్రైనేజీలు పొంగడము వల్ల ఇబ్బందులు పడుతున్నారని తెలియ చేయడం జరుగింది. ఈ ప్రపోజల్స్ ను ఎక్స్ మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్ రెడ్డి కి, మరలా ప్రస్తుత మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి కి కూడా 2 వారాల క్రితం ఇచ్చివచ్చినా ఎటువంటి స్పందన లేనందున, జనరల్ మేనేజర్ ఆయన తరుపునుండి కూడా ఎండీ కి ఇక్కడి పరిస్థితి వివరించి, బడ్జెట్ అనుమతులు తీసుకొని రావాలని కోరిన వినయకనగర్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి. ఈ కార్యక్రమంలో దీన్దయాల్ కాలనీ వాసులు ఉపేంద్ర , జగదీశ్వర్ పాల్కొన్నారు .

## ఉదృతంగా బొగత.. సందర్శన నిలిపివేత

ములుగు జిల్లా వాజేడు మండల పరిధి చీకుపల్లి సమీపంలోని బొగత జలపాతం ఉదృతంగా ప్రవహిస్తోంది. దీంతో జిల్లా ఆటవీశాఖ అధికారులు సెప్టెంబర్ 1 నుంచి సందర్శన నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో బొగతా ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. దీంతో పర్యాటకులకు భద్రత మేరకు జలపాతం సందర్శన నిలిపివేశామని, పర్యాటకులు గమనించాలని అధికారులు కోరారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు యువత మండల వైస్ ప్రెసిడెంట్ పిల్లిండ్ల మహేష్ పాఠశాల ఛైర్మన్ సాగినాల లక్ష్మీనారాయణ



రామపురం రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఆగస్టు, 31 శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, గౌరవ రవాణా, యువత మరియు క్రీడల శాఖ మంత్రివర్యులు గారి ఆదేశం మేరకు పెన్షన కార్యక్రమంలో, సరస్వతి పల్లె గ్రామ పంచాయతీ కార్యదర్శి, సిబ్బందితో కలిసి పాల్గొన్న తెలుగు యువత మండలఉపాధ్యక్షులు పిల్లిండ్ల మహేష్ ఆయన తో పాటు ఈకార్యక్రమంలో పాల్గొనటీడీపీ కార్యకర్తలు ,వెంకటరమణ ,గాడి వెంకటేష్ ,పుల్లయ్య, వీరనాగమ్మ ,వీరనాగయ్య, పి.లక్షుమయ్య ఆలయ కమిటీఛైర్మన్ ,గారు మన ప్రియతమ నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన మాట కోసం కట్టుబడి ఉంటాడని,అందుచేత నెలకు సంబంధించి రూపాయలు, మరియు 4000 రూపాయలు ఇవ్వడం జరుగుతుంది వితంతువులకు,దీర్ఘకాలిక వ్యాధులు, ఉన్న వాళ్లకు అన్ని పెంచి ఇవ్వడం జరిగినది. ఈ ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ పింఛనీ కార్యక్రమము సరస్వతి పల్లె గ్రామంలోని సరస్వతి పల్లె,హరిజనవాడ, నాయిని వారి పల్లి, మరియు ఉడుము వారి పల్లి పెన్షన్ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించటం జరిగింది. సరస్వతిపల్లి గ్రామంపంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి అతని సహచరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన యువ నాయకులు షేక్ నియాజ్



రామాపురం మండలం జనసముద్రం న్యూస్ ఆగస్టు, 31 నీలకంఠరావుపేట గ్రామం రామాపురం మండలం లో ఈరోజు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ జరిగింది అవ్వ తాతలకు తెల్లవారుజామున 5:00 కి నిద్రపోతుంటే లేపి మరి పింఛన్ ఇవ్వడం జరిగింది వర్షం పడుతున్న వేళ లెక్క చేయకుండా పింఛన్ల పంపిణీ 95 శాతానికి పైగా పంపిణీ చేయడం జరిగింది. అవ్వ తాతలకు ఒకరోజు ముందుగానే పింఛన్లు రావడంతో పండగ వాతావరణం నెలకొంది చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒకరోజు ముందుగానే పింఛన్లు ఇవ్వడం చాలా సంతోషమని అవ్వ తాతలు మరియు వికలాంగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు చరిత్ర తిరగరాశారు ఒక ముఖ్యమంత్రి అనుకుంటే ఇలా కూడా చేయొచ్చు అని అవ్వ తాతలు అనుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సచివాలయ సిబ్బందితోపాటు మన నిలకంఠరావుపేట టిడిపి నాయకులు యువ నాయకుడు షేక్ నియాజ్ ఫీల్డ్ అసిస్టెంట్ నాగిరెడ్డి పెంచల్ రెడ్డి జెడ్పి హై స్కూల్ చైర్మన్ సయ్యద్ పీర్ మరియు ఉపసర్పంచ్ సయ్యద్ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

## బ్రిడ్జి పై నుండి ప్రవహించిన పట్లవీడు వాగు

**- పట్లవీడు,యర్రబాలెం,ముటుకూరు గ్రామాల మధ్య స్తంభించిన రాకపోకలు**





జనసముద్రంన్యూస్, ఆగష్టు 31, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం. మండలంలోని పట్లవీడు వాగు శుక్రవారం నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా (శనివారం) మధ్యాహ్నం 1.30ని.ల నుండి బ్రిడ్జి పై నుండి ఉధృతంగా ప్రవహించింది. దీంతో మాచర్ల నుండి పట్లవీడు, యర్రబాలెం, ముటుకూరు వరకు ప్రతి రోజు తిరిగే ఆర్టీసీ బస్సు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు వాగు రాకపోవడంతో యధావిధిగా ముటుకూరు వరకు తిరిగింది. ఇక మధ్యాహ్నం నుండి వాగు బ్రిడ్జి పై నుండి ప్రవహిస్తూ ఉండటం తో బస్ పట్లవీడు సచివాలయం వద్ద నుండే మలుపుకొని మాచర్ల వెళ్ళటం జరిగింది. దీంతో పట్లవీడు, యర్రబాలెం, ముటుకూరు గ్రామాల మధ్య రాకపోకలు స్తంభించటంతో ఆయా గ్రామాల ప్రజలు వివిధ పనుల నిమిత్తం మాచర్ల వెళ్ళేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ వాగు ఉధృతి ఇలాగే కొనసాగితే ఇక రాకపోకలకు పూర్తి అంతరాయం ఏర్పడినట్లేనని చెప్పవచ్చు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన యువ నాయకులు యనమల మదన్ మోహన్



లక్కిరెడ్డిపల్లి రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఆగస్టు, 31 గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మరియు రాష్ట్ర మంత్రివర్యులు మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి గారి ఆదేశానుసారము ఈరోజు ఉదయం చౌటపల్లి పంచాయతీ హరిజనవాడ నందు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న లక్కిరెడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు యనమల మదన్ మోహన్ ,మరియు లక్కిరెడ్డిపల్లి మాజీ జెడ్పిటిసి రెడ్డయ్య యాదవ్ , ఈ సందర్భంగా మదన్ మోహన్ మాట్లాడుతూ సామాజిక పెన్షన్లు ఒక్కరోజు ముందుగానే పంపిణీ చేయడం అభినం దనీయమని ముఖ్యమంత్రి వర్యులు కు మరియు మంత్రివర్యులకు కృతజ్ఞతలు తెలిపారు . పెన్షనర్లు అందరూ హర్ష మువ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గురుస్వామి వెంకటేశ్వర్లు,సహదేవ, కుర్రా సునీల్, శివ, చెల్లు శ్రీనివాసులు, ఆదిమూలం రెడ్డిశేఖర్, దండ రామచంద్ర, మోడల్ స్కూల్ వైస్ చైర్మన్ చిట్లూరు చలపతి, అంగడి వెంకటరమణ , వాటర్ ప్లాంట్ మనీ, నతీష్, చక్రాల వెంకటసుబ్బయ్య, చికెన్ సెంటర్ వేణు, ఉడుము ప్రసాదు, గంపల ఆంజనేయులు, సచివాలయం సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ మధు, భారతి, నాగరాజు, హరిజనవాడ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పాల్గొన్న ఎక్స్ వైస్,ఎంపీపీ అనుపల్లి రాంప్రసాద్ రెడ్డి




రాయచోటి జనసముద్రం న్యూస్ ఆగస్టు ,31 ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం తూచా తప్పకుండా నెరవేర్చుకుంటుంది. భాగంగా సెప్టెంబర్ నెల ప్రారంభం సెలవు దినం కావడంతో ఆగస్టు 31 వ తేదీన పెన్షన్ పంపిణీ ముందుగానే పంపిణీ చేయడంతో సుబ్బాల గ్రామ ప్రజలు సంతోష వ్యక్తం చేస్తున్నారు . ఈ కార్యక్రమం నిర్వహించింది. ఈ పంపిణీలో రాయచోటి మండలం శిబ్యాల గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు ఎక్స్ వైస్, ఎంపీపీ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు సచివాలయ సిబ్బంది పాల్గొని పెన్షన్ పంపిణీ చేశారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

# బేసిక్ లైఫ్ సపోర్ట్, ఫస్ట్ ఎయిడ్ పై ఓరియంటేషన్ మరియు ట్రైనింగ్ ప్రోగ్రాం




జనసముద్రంన్యూస్, ఆగష్టు 31, పల్నాడు జిల్లా, మాచర్ల. రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల, పద్మావతి నర్సింగ్ హోమ్ మరియు కెసిపి యాజమాన్యం వారి యొక్క సహకారంతో బేసిక్ లైఫ్ సపోర్ట్ మరియు ఫస్ట్ ఎయిడ్ పై ఓరియంటేషన్ మరియు ట్రైనింగ్ కార్యక్రమం వెలగపూడి లక్ష్మణ్ దత్తు ఆడిటోరియం నందు డాక్టర్ అల్లం వెంకటేష్, డాక్టర్ మందలపు మౌనిక మరియు డాక్టర్ మారేపల్లి భవ్యశ్రీ వారిచే సాధారణ జీవితంలో జరుగు అనేక ఆకస్మిక సంఘటనలు అయినటువంటి హార్ట్ ఎటాక్, స్పృహను కోల్పోవడం, పెరాలసిస్, పాముకాటు, కుక్క కరిచినప్పుడు, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు, బ్రెయిన్ ఎటాక్ జరిగినప్పుడు తీసుకోవలసినటువంటి అనేక జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. హాజరైనటువంటి ఒకేషనల్, పలనాడు, కృష్ణవేణి, ప్రతిభ కాలేజీ విద్యార్థులకు , కమ్యూనిటీ మరియు ప్రాథమిక హెల్త్ సెంటర్లకు సంబంధించిన హెల్త్ అసిస్టెంట్లకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెసిపి జనరల్ మేనేజర్ వెంకటరమణ, హెచ్ఆర్ శ్రీనివాసరావు, రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ 3150 డిప్యూటీ గవర్నర్ డాక్టర్ కొండవీటి రామకోటయ్య, లబ్బర్ అధ్యక్షురాలు కొండవీటి కృష్ణకుమారి ,సెక్రటరీ నిమ్మగడ్డ సురేఖ, ట్రెజరర్ అన్నపురెడ్డి లక్ష్మి, ప్రోగ్రాం కన్వీనర్ మారేపల్లి లక్ష్మీనారాయణ, పిన్నెల్లి జై సింహారెడ్డి, రోటరీ సభ్యులు పటాన్ నాగూర్ వలి,తుమ్మల సత్య ప్రసాద్, అన్నపురెడ్డి నాగార్జున రెడ్డి, శ్రీనివాసరావు మరియు కెసిపి యాజమాన్యం వారు పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించాలన్న ఆయనే దాన్ని తిరగరాయాలన్న ఆయనే

**- నరసింహం నటనకి 50 ఏళ్లు పూర్తి**

**- ఎంతోమందికి ఆదర్శం, లక్షలాది క్యాన్సర్ పేషెంట్లకు ఆపద్బాంధవుడు**




జనసముద్రంన్యూస్, ఆగష్టు 31, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి.తెలుగుతేజం నట విశ్వరూపం, నటసింహం, నందమూరి అందగాడు నందమూరి బాలకృష్ణ సినీ రంగ ప్రవేశం చేసి నేటితో 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కారంపూడి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసుకొని ఆయనకి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా పట్టణ మరియు మండల నాయకులు మాట్లాడుతూ ఒక చరిత్ర సృష్టించాలన్న ఆయనే దాన్ని తిరగరాలన్న ఆయనే. అలాంటి మన నందమూరి బాలకృష్ణ నటనకి నేటితో 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ ఎంతోమందికి ఆదర్శప్రాయంగా నిలుస్తూ లక్షలాది క్యాన్సర్ బాధితులకు దేశ చరిత్రలోనే ఒక కొత్త విధానానికి నాంది పలికి లక్షల్లో ఖర్చయ్యే క్యాన్సర్ వైద్యాన్ని కూడా ప్రతి ఒక్కరికి ఫ్రీగా అందిస్తూ నటనలోనే కాదు ప్రత్యక్షంగానూ దేవుడు లాగా కనిపించే నందమూరి బాలకృష్ణ నటన కి ఎవరు సాటిరారు అంటూ ఆయనకి శుభాకాంక్షలు తెలుపుతూ రానున్న రోజుల్లో ఆయన మరిన్ని చరిత్రలో నిలిచిపోయే చిత్రాలు తీయాలని అలాగే తండ్రికి తగ్గ తనయుడిగా ఎప్పటికి కూడా ఆయన నటనలో చిరస్థాయిగా నిలిచిపోవాలని, రానున్న తరంలో కూడా ఆయన తండ్రికి తగ్గ నటనతో రాణిస్తున్నాడని అలాంటి ఆయన ఎప్పటికీ చల్లగా ఉండాలని కోరుకుంటున్నామని ప్రతి అభిమాని ఆయన అడుగుజాడల్లో నడుస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మరియు పట్టణ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ దృష్ట్యా పల్నాడు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే జూలకంటి



జనసముద్రంన్యూస్, ఆగష్టు 31, పల్నాడు జిల్లా, మాచర్ల, వెల్దుర్తి. తుఫాను పలనాడు ప్రాంతం పై ఎక్కువగా ప్రభావితం చూపించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సూచించారు. వాతావరణ శాఖ అధికారులు పల్నాడు జిల్లాను తుఫాను ప్రభావిత రెడ్ జోన్ గా ప్రకటించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈసందర్భంగా ఆయన ప్రజలకు పలు సూచనలు చేశారు. తుఫాను ప్రభావంతో చెరువులు, కుంటలు, వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉంది, కాబట్టి వాటి వైపుకు వెళ్ళవద్దని ప్రజలకు సూచించారు. విద్యుత్ స్తంభాల వద్ద అప్రమత్తంగా ఉండాలన్నారు. మట్టి మిద్దెలు శిధిలావస్థకు చేరిన ఇళ్లల్లో నివసించవద్దని ప్రత్యామ్నాయ నివాసాలలో నివసించాలన్నారు. పట్టణాల్లో రోడ్ మీద నడిచేటప్పుడు పాదచారులు మ్యాన్ హోల్స్ గమనించి నడవాలన్నారు. వాహనదారులు రోడ్ల పై వెళ్ళేటప్పుడు వర్షానికి టైర్లు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉంది. కావున వాహనాలను నడపాలి. వరద బారిన పడ్డ ప్రజలను ఆదుకునేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# జోరు వానలో ఆగని ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం



జనసముద్రంన్యూస్, ఆగష్టు 31,పల్నాడు జిల్లా, కారంపూడి.పట్టణంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు సచివాలయ ఉద్యోగులు, ఎన్డీయే కూటమి నాయకులు శనివారం తెల్లవారుజాము నుంచే ప్రతి ఇంటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెన్షన్ దారులందరూ ఎంతో సంతోషంతో ఒకటో తారీఖున ఇవ్వాల్సిన పెన్షన్ ఆదివారం రావడం వలన ఈనెల 31నే ఒకరోజు ముందుగా శనివారమే పింఛన్లు ఇవ్వటం చాలా ఆనందదాయకమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు, ఫించన్ దారులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

బెల్లంపల్లి మున్సిపల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత శనివారం సాయంత్రం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో చర్చించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కలెక్టర్ ని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# 63వ బూత్ లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల కార్యక్రమం



జనసముద్రంన్యూస్, ఆగష్టు 31, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్. 10వ వార్డు లోని 63వ బూత్ నందు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మరియు టిడిపి కార్యకర్తలు వేముల మంగమ్మ, అన్న బోయిన అమలింగం, పత్తిపాటి నాగేంద్ర, చల్లా హనుమంతు, పాగళ్ల పూర్ణచంద్రరావు, కుప్పల నాగమ్మ , శంకర్, దాచేపల్లి సైదులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారని 63వ బూత్ ఇంచార్జ్ ఎస్.కె.జానీ భాషా తెలియజేశారు.

# మాచర్లలో ఘనంగా జరిగిన వనం-మనం కార్యక్రమం



జనసముద్రంన్యూస్, ఆగష్టు,31, పల్నాడు జిల్లా, మాచర్ల. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం నందు వనం-మనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ సరోజినీ దేవి, ఏపీఓ నాగరాజు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఈఓపిర్డి కోటేశ్వరరావు, గోపి, లూర్దుబాబు, మాడెబోయిన గురు ప్రసాద్, బొల్లయ్య, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలి

**- టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు**



జనసముద్రంన్యూస్ ఆగష్టు 31, పల్నాడు జిల్లా, నర్సరావుపేట. బంగాళాఖాతంలో వాయుగుండం వల్ల రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో.. ప్రజలు అప్రమత్తంగా, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సూచించారు. వాయుగుండం తీరం దాటేప్పుడు వర్షాలు మరింత ఎక్కువ అయ్యే అవకాశం ఉన్నందున.. కొండ చరియలు విరిగిపడే, ముంపునకు గురయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. చెరువులు, నదులు ఎక్కువగా పారే చోట ప్రజలు ప్రయాణం చేయవద్దు. విద్యుత్, నీటి పారుదల, రెవెన్యూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. ఎన్డీయే నాయకులు, కార్యకర్తలు ఈ విపత్కర పరిస్థితిలో ప్రజలకు తోడుగా నిలుస్తూ.. చేతనైన సహాయం చేయాలని కోరారు. మా ఆఫీస్ వైపు నుండి ఏ అవసరం ఉన్న మేము అందుబాటులో ఉంటాం. కావున ఈ క్రింది నెంబర్ లలో సంప్రదించగలరని ఎంపీ తెలిపారు. నరసరావుపేట :o919849121352,o91 76609 92306,o918328306442

గుంటూరు :9346643099,8333835555.

# లబ్ధిదారుల కళ్ళల్లో ఆనాందాలు



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి ఆగస్టు 31 గోపాలపురం నియోజకవర్గం ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురం గ్రామ పంచాయతీ హరిజనపేటలో యన్.టి.ఆర్ భరోసా పెన్షన్లువృద్ధాప్య , వితంతువు , దివ్యాంగులకు , చెప్పులు , డప్పు కళాకారులకు యన్.డి.ఏ కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు ఈరోజు లబ్ధిదారుల ఇంటివద్దకు వెల్లి పెన్షన్ల పంపిణీ చేసిన స్థానికులు ద్వారకాతిరుమల మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కొత్తపల్లి సుబ్బారావు , ఎలా వుందమ్మా యన్.డి.ఏ ప్రభుత్వం పనితీరు మీరందరికి ప్రతీ నెల పెన్షన్లు అందుతున్నాయా అని లబ్ధిదారులను అడగగా చాలా బాగుందండి 4000/-, 6000/-, 10000/- రూపాయలు ఇంటి వద్దకు తెచ్చి ఇస్తున్నారు చాలా ఆనందంగా ఉందని చంద్రబాబు పవన్ కల్యాణ్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని సంతోషం వ్యక్తం చేసారు


# తిరువందల నాగరత్నమ్మ అయిదవ వర్ధంతి సందర్భంగా గొప్ప అన్నదానం






రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్, ఆగస్టు 31.ఆంధ్రప్రదేశ్, అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, ఓబులవారిపల్లి మండలం, అప్పారావు, సర్కిల్ కాశీనగరం నందు ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమమును అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, చిట్వేల్ మండలం, చిల్లా వాండ్లపల్లి గ్రామం వాస్తవ్యులు కాకులూరు రాజా యాదవ్ మరియు వారి కుమారుడు కాకులూరు వినోద్ యాదవ్ స్వయంగా సందర్శించి రాజా యాదవ్ పిన్ని గారైన తిరువందల నాగరత్నమ్మ అయిదవ వర్ధంతి సందర్భంగా 31-8-2024 వ తేదీన ఆమె భర్త తిరువందల వెంకటస్వామి, అల్లుడు బడుగ వెంకట యాదవ్, కూతురు సిద్దేశ్వరి, మనమరాలు వినీల యాదవ్, వినీషా యాదవ్ మరియు కుటుంబ సభ్యులు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమంలో వృద్ధులకు, దివ్యాంగులకు, బాల బాలికలకు దారిన వెళ్లే బాటసారులకు గొప్ప అన్నదానం జరిపించారు. వివిధ రకాలైన వంటలతో, రుచికరమైన వంటలతో అన్నదాన కార్యక్రమం మధ్యాహ్నం 12:30 నుండి 3 గంటల వరకు జరిగినది. ఈ అన్నదాన కార్యక్రమమును కాకులూరు రాజా మరియు వారి కుమారుడు కాకులూరు వినోద్ చేతుల మీదగా జరిపించారు.వారికి వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ కోరడమైనది. ఇలాగే అన్నదాన కార్యక్రమం జరిపించదలచిన వారు కుల మతాలకు, ప్రాంతాలకు, పార్టీలకు అతీతంగా అన్నదాన కార్యక్రమం జరిపించి వారి గొప్ప మనసును చాటుకోవలసినదిగా జీవనజ్యోతి ఆనంద నిలయ బృందం కోరడమైనది. అన్నదానం జరిపించే వాళ్లు ఒక వారం ముందుగా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించవలెను. 9014184279, 9703105755, 9030068619.

# చలనచిత్ర చరిత్రలో హీరో బాలకృష్ణ 50సం.లు పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన వేడుకలు





జనసముద్రంన్యూస్, ఆగష్టు 31, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్. హిందూపురం నియోజకవర్గ శాసనసభ్యులు , నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ తెలుగు చలనచిత్రం లోనికి అడుగుపెట్టి నేటికి 50సం.పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం మాచర్ల పట్టణంలోని మెయిన్ రోడ్డులో వున్న సీనియర్ యన్.టి.ఆర్ బొమ్మ దగ్గర వేడుకలు ఘనంగా జరిగాయి. అలాగే భారీ కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, మద్దిగపు వెంకట్రామిరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంభంపాటి అనిల్ కుమార్,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువత కార్యదర్శి కొమెర శివ,బత్తుల నీలంరాజు,పరస వెంకన్న బాబు,మాచర్ల పట్టణ బీజేపీ అధ్యక్షుడు ఓర్సు క్రాంతికుమార్,కొమర శీను,మంజుల వెంకటేశ్వర్లు,బత్తుల కుమార్,బత్తుల మల్లికార్జున, బత్తుల చెంచయ్య, ఉప్పుతోల్ల దుర్గారావు, కొమెర సాంబ, దేరంగుల వెంకటేష్, బత్తుల అమర్, ఉప్పుతోల్ల అంజిబాబు, చల్లా వెంకటేశ్వర్లు, బత్తుల లక్ష్మి నారాయణ, మద్దిగపు చిన్న వెంకట్రామి రెడ్డి, పరిమళ విజయ్, దొడ్డ చందు, ఎస్కే జానీ భాష , నార్ల రాముడు,చల్లా సాంబ, D.గురువులు, దేగల కమలాకర్, చల్లా హరిబాబు, బత్తుల రమణ,రాజా రత్నం,గురు కృష్ణ,తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

# వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా చిన్నారులతో కలిసి మొక్కలు నాటిన మెట్టు గోవిందరెడ్డి




జనసముద్రంన్యూస్, ఆగష్టు 31, పల్నాడు జిల్లా, మాచర్ల. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న వనమోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మాచర్ల స్వామి వివేకానంద ఆశ్రమంలో వనమహోత్సవ కార్యక్రమానికి ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా మెట్టు గోవింద రెడ్డి మాట్లాడుతూ పచ్చని చెట్లు, పచ్చని పంట పొలాలు, గలగల పారే సెలయేర్లు ప్రకృతి మనకి ఇచ్చిన సంపదని వాటిని మనం భావితరాల వరకు అందించాలని పిలుపునిచ్చారు. చిన్నారులు పుట్టినరోజున ప్రతి ఒక్కరు తమ పరిసరాలలో ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి చిన్నారుల చేత ప్రతిజ్ఞ చేయించారు. మనందరం కూడా హరితాంధ్రప్రదేశ్ ధ్యేయంగా భవిష్యత్ తరాలకు మనం గ్రీన్ ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా పనిచేయాలని ప్రతిజ్ఞ చేయించారు

# భారీ వర్షాలు, అప్రమత్తంగా ఉండండి డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్

**- వర్షాలు తగ్గేంత వరకు సిబ్బందికి సెలవులు మంజూరు కాబడవు**

**- సిబ్బంది గ్రామాల్లో ఉంటూ ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించాలి**





జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 31. గ్రామం ద్వారకాతిరుమల ఏలూరు : జిల్లాలో భారీ వర్షాల కారణంగా ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ సూచించారు , శనివారం ద్వారకా తిరుమల పంచాయతీ కార్యాలయానికి ఆకస్మికంగా తనిఖీ చేసిన డీపీఓ వర్షాల కారణంగా గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉన్నారా లేదా అన్న విషయంపై అరా తీశారు. విస్తరణ అధికారి ఏ.వి సుబ్బరాయన్ గ్రామ సర్పంచ్ స్వర్ణలత తో కలిసి డ్రైనేజీలు, త్రాగునీరు బోర్లు, పారిశుధ్యం నిర్వహణ పరిశీలించారు. సందర్భంగా డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి డైరెక్టర్ కృష్ణతేజ, కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశాలు మేరకు స్వచ్ఛమైన త్రాగునీరు ప్రజలకు అందించాలని, పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని, లోతెట్టు ప్రాంతాలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలని, ఇతర డిపార్ట్మెంట్ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ కంట్రోల్ రూమ్ కి ప్రజల నుంచి వచ్చిన సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు కూడా కాచి చల్లార్చిన నీరు త్రాగాలని, వయోవృద్దులు, పిల్లలు తోడులేకుండా బైటకు రావద్దని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశాలతో జిల్లా యంత్రంగం అన్ని ఏర్పాట్లు చేసిందని అన్నారు. వర్షాలు తగ్గేంత వరకు సిబ్బందికి సెలవుకు మంజూరు చేయబడవని డీపీఓ విశ్వనాథ్ తెలిపారు. అనంతరం త్రాగునీరు పరీక్ష కిట్టు ద్వారా నీటి పరీక్షలు ఎలా చేస్తున్నారో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

# ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశాలతో గుడివాడలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్




జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఆగస్టు. 31.వర్షపు నీటితో అపరిశుభ్ర వాతావరణం ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్న మున్సిపల్ సిబ్బంది ఎడతెరిపి లేని వర్షాలకు జిల్లాలోని అనేక మున్సిపాలిటీల కంటే మెరుగ్గా గుడివాడ పరిస్థితి...అపరిశుభ్ర వాతావరణం ఏర్పడకుండా నిర్వహిస్తున్న శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కు ప్రజలు సహకరించాలి... అల్పపీడన ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా..... వర్షపు నీరు నిలిచి ప్రజల ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశాల మేరకు.... గుడివాడ పట్టణ వ్యాప్తంగా మున్సిపల్ అధికారులు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ప్రధాన డ్రైన్లతో పాటుగా.... అంతర్గత డ్రైన్లలో వర్షపు నీటి ప్రవాహానికి ఇబ్బందులు తలెత్తకుండా ఎక్కడికక్కడ మున్సిపల్ సిబ్బంది సిల్ట్ ను తొలగిస్తున్నారు. వర్షాల కారణంగా అపరిశుభ్ర వాతావరణం ఏర్పడకుండా రోడ్ల వెంబడి, కాలనీలలో ఉన్న చెత్తను స్పెషల్ డ్రైవ్ ద్వారా సిబ్బంది తొలగిస్తున్నారు. ముఖ్యంగా ఇటీవల ప్రధాన డ్రైన్లలో సిల్టును తొలగించడంతో ప్రధాన రహదారులలో రోడ్లపై నీరు నిలవడం లేదంటూ అధికారులు తెలియచేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తీసుకున్న చర్యల వల్ల సత్ఫలితాలు వస్తుండడంతో ప్రజలు అభినందిస్తున్నారు. పట్టణంలో కొన్ని లోతట్టు ప్రాంతాలు వర్షపు నీటితో ముంపునకు గురైన అలాంటి చోట్ల కూడా సమస్యను పరిష్కరించేందుకు స్పెషల్ డ్రైవ్ ద్వారా అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఎక్కడైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలంటూ అధికారులు ప్రజానీకానికి సూచించారు. విరామం అనేది లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా జిల్లాలోని ఇతర మున్సిపాలిటీల కంటే గుడివాడ పరిస్థితి ఎంతో మెరుగ్గా ఉందని అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ ను కొనసాగిస్తామన్నారు. పట్టణ వ్యాప్తంగా జరుగుతున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ను మున్సిపల్ కమిషనర్ జి. బాలసుబ్రమణ్యం నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. సమస్యల తీవ్రత దృష్ట్యా ఆయన సిబ్బందికి పలు సూచనలు చేస్తున్నారు.

# ఆంధ్రప్రదేశ్ ఐటీశాఖమంత్రినారా లోకేష్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన బోళ్ల రాజీవ్



(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజవర్గం ప్రతినిధి) ఆగస్టు 31: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా , ఐటి శాఖామంత్రివర్యులు నారాలోకేష్ ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువ ప్రముఖ ప్రారిశ్రామిక వేత్త మాజీ కేంద్ర మంత్రివర్యులుబోళ్ల బులిరామయ్య వారిమనవడు. బోళ్ల రాజీవ్ బాబు మర్యాద పూర్వకంగ కలవడం జరిగింది , బోళ్ల రాజీవ్ ని రాష్ట్ర విద్యా , ఐటీ రంగం శాఖామంత్రి వర్యులు.నారా లోకేష్ బాబు ఆయన నివాసానికి బోళ్ల రాజీవ్ ని ఆహ్వానించారు , నారా లోకేష్ బాబు . మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రారిశ్రామిక వేత్తలందరు మన ప్రభుత్వానికి సహకరించాలని మనమంతా మన రాష్ట్ర ప్రారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి పధంలోకి నడిపిద్దామని మీరంతా మన ప్రభుత్వానికి పూర్తిగా సహకరించాలని ఆయన కోరారు , బోళ్ల రాజీవ్ బాబు. మాట్లాడుతూ మీ సూచనల మేరకు మా ప్రారిశ్రామిక వేత్తలందరు మన ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి సహకరిస్తామని భరోసా ఇచ్చారు. ఆయనకు నారా లోకేష్ బాబు అభినందనలు తెలిపారు.

# రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ సర్వే




బొనకల్, ఖమ్మం జిల్లా, ఆగష్టు 31:- శనివారం మండల పరిధిలో రామాపురం, గార్లపాడు గ్రామాలలో రేషన్ కార్డు లేని రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి కొండూరి విజయ భాస్కర్ రెడ్డి చే నిర్వహించబడింది. రామాపురం గ్రామంలో గ్రామంలో నేడు నిర్వహించిన సర్వే లో మొత్తం 10 రైతు కుటుంబ సభ్యులకు గాను, 8 రైతు కుటుంబ సభ్యుల నిర్ధారణ చేయడం జరిగింది. గార్లపాడు గ్రామంలో మొత్తం 64 రైతు కుటుంబ సభ్యులకు గాను, 31 రైతు కుటుంబ సభ్యుల నిర్ధారణ చేయడం జరిగింది. అదేవిధంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన 33 మంది రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ చేయడం జరిగింది. షెడ్యూల్ ప్రకారం రేషన్ కార్డు లేని రైతులు ఆయా గ్రామాలలో ధ్రువీకరణ పత్రంతో పాటు, కుటుంబ సభ్యుల ఆధార్ జిరాక్సులు, లోన్ అకౌంట్ జిరాక్సులు, పట్టాదారు పాస్బుక్ నకలు వంటి వివరాలతో మండల వ్యవసాయ అధికారి మరియు వ్యవసాయ విస్తరణ అధికారుల బృందాన్ని సంప్రదించాలి. షెడ్యూలు ప్రకారం సోమవారం(02-09-2024)నాడు చిరునోముల, చొప్పకట్లపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయాల నందు కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కావున అర్హత ఉన్నటువంటి రైతులు గమనించి సంబంధిత పత్రాలతో వ్యవసాయ శాఖ బృందాన్ని సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు బద్ధల కార్తీక్, బంధం రజిత, మరీదు త్రివేణి, గోగుల హరికృష్ణ, షేక్ హుస్సేన్ సాహెబ్ మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు నగర ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

**- ఉభయ గోదావరి జిల్లాల అధికార ప్రతినిధి**

**- ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ శ్రీ రెడ్డి అప్పల నాయుడు**



జన సముద్రం న్యూస్ ఏలూరు టౌన్ రిపోర్టర్ ఆగస్టు 31 ఏలూరు ప్రజలకు విజ్ఞప్తి ఏమనగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రోడ్లన్నీ జలమయం అయ్యాయని,ఈ పరిస్థితుల్లో ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని ఉభయ గోదావరి జిల్లాల అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు నగర ప్రజలకు సూచించారు.. ఎక్కడికక్కడే రోడ్లు జలమయం కావడంతో మేన్ హెూల్స్ దగ్గర కూడా జాగ్రత్తగా ప్రయాణం చేయాలని అన్నారు.. ప్రమాదాలకు గురికాకుండా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ఇప్పుడు పడుతున్న భారీ వర్షాలకు వాగులు,వంకలు పొంగి నీరు రోడ్ల మీద నిలిచిఉందని, ప్రతి ఒక్కరూ కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అప్రమత్తంగా ఉండాలని రెడ్డి అప్పల నాయుడు నగర ప్రజలకు సూచించారు..

# వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి నీ కలిసిన అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్



రాయచోటి జనసముద్రం న్యూస్ ఆగస్టు, 31 ఈరోజు మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని పులివెందుల పర్యటనలో భాగంగా పెల్లిమర్రి మండలం గొందిపల్లి దగ్గర కలవడం జరిగినది నేను నా మిత్ర బృందం అన్నమయ్య జిల్లా అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్, ఎండపల్లి పోలు సుబ్బారెడ్డి సుగవాసి శ్యాం కుమార్, అమీర్, జావేద్. తదితరు పాల్గొన్నారు.

# వేముల శ్రీకాంత్ మృతి బాధాకరం

**-నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



జనసముద్రం ఆగస్టు 31: డిండి :- నల్లగొండ జిల్లా డిండి మండలం తవక్లపూర్ గ్రామానికీ చెందిన వేముల శ్రీకాంత్ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం తవక్లాపూర్ గ్రామంలో శ్రీకాంత్ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. శ్రీకాంత్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముక్కమళ్ళ బాలయ్య,అరెకంటి రాములు,మాజీ సర్పంచ్ కృష్ణయ్య,వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ,గోరేటి జైపాల్,వెంకటేశ్వర్ రావు,రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ లో రాజీ పడదగిన కేసులను పరిష్కరించాలి



యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు. 31,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లాలో అన్ని న్యాయస్థానాల్లో సెప్టెంబర్ 28న నిర్వహించనున్న లోక్ అదాలత్ లో రాజీ పడదగిన కేసులను పరిష్కరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు అన్నారు. జాతీయ లోక్ అదాలత్ పై సమీక్ష సమావేశాన్ని శనివారం కోర్టు చాంబర్లో పోలీస్ అధికారులతో నిర్వహించారు. ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న రాజీ పడదగు క్రిమినల్ కేసులలో అధిక కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు,ట్రాఫిక్ కేసుల పరిష్కారం అంశాలపై సమీక్ష నిర్వహించారు.

# ఆగకుండా కురుస్తోన్న వర్షం

రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా వైపుగా కదులుతున్న వాయుగుండం తీవ్రంగా బలపడింది. కళింగపట్నానికి దక్షిణంగా 30కి.మీ, విశాఖకు ఈశాన్యంగా 90 కి.మీ దూరంలో వాయుగుండం కేంద్రీకృతమై ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో ఏపీ, తెలంగాణల్లో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. మరో రెండ్రోజుల పాటు ఇదే పరిస్థితి ఉంటుందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్, ములుగు, భద్రాద్రి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, పెద్దపల్లి, కరీంనగర్, భూపాలపల్లి, మహబూబ్నగర్, నారాయణపేట, వికారాబాద్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురుస్తాయంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. భారీ వర్షాలతో తెలంగాణలోని వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు, ప్రాజెక్టులు, జలాశయాలు నిండుకుండలా మారాయి. ఈనెల 3 వరకు వర్షం హెచ్చరికలు ఉండటంతో అప్రమత్తంగా ఉండాలని ప్రజలను ప్రభుత్వం ఆదేశించింది. భారీ వర్షాలపై సీఎం రేవంత్ కూడా ఆరా తీశారు. వర్షాల నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మున్సిపల్, విద్యుత్, వైద్యారోగ్య, రెవెన్యూ శాఖలు మరింత చురుకుగా వ్యవహరించాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్త వహించాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సహాయక శిబిరాలకు తరలించాలన్నారు. రిజర్వాయర్ల గేట్లు ఎత్తే ముందు దిగువ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని చెప్పారు.

# భారీవర్షాలు నేపథ్యంలో అధికారులను అప్రమత్తం చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

**- టెలికాన్ఫరెన్స్ నిర్వహించి అధికారులకు దిశ నిర్దేశం చేసిన కలెక్టర్**

**- జిల్లా,డివిజన్,మండల స్థాయిలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు**



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 31 ఏలూరు జిల్లాలో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రానున్న మూడు రోజులపాటు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలనూ తీసుకోవాలని కె.వెట్రిసెల్వి ఆదేశించారు. జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఆర్డిఓలు, తాహశిల్దార్లతో తన ఛాంబర్ నుంచి శనివారం ఉదయం కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకొని ఆయా శాఖలు తీసుకున్న ముందు జాగ్రత్త చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వర్షాల కారణంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధిత అధికారులు మండలాల్లోనే ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. జిల్లా స్థాయితోపాటు, డివిజన్, మండల స్థాయిలో కూడా కంట్రోల్ రూములను ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా రెవెన్యూ, పంచాయితీరాజ్, నీటి పారుదల, వైద్యారోగ్యశాఖ, విద్యుత్, వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య, ఉద్యాన, గృహనిర్మాణ శాఖలు మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కాజ్వేలు, కల్వర్టులవద్ద కాపలా ఉంచాలని, నీరు పారే సమయంలో వాటిపై నుంచి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. రిజర్వాయర్ల నుంచి నీరు విడుదల చేసేముందు రెవెన్యూ అధికారులకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలని డిపిఓకు సూచించారు. ఆసుపత్రుల్లో మందులు, అవసరమైన సామగ్రి సిద్దంగా ఉంచాలని, క్షేత్రస్థాయి సిబ్బంది ఈ మూడు రోజులూ గ్రామాల్లోనే ఉండాలని వైద్యారోగ్యశాఖను ఆదేశించారు. విద్యుత్ స్తంబాలు నేలకూలడం, వైర్లు తెగిపడటం కారణంగా ఎక్కడా ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎపిఈపిడిసిఎల్ అధికారులకు సూచించారు. పంట పొలాల్లో నీరు నిలిచి ఉండకుండా చూడాలన్నారు. మత్స్యకారులు ఎవరూ చేపల వేటకు వెళ్లకుండా హెచ్చరికలు జారీ చేయాలని ఆదేశించారు. ఆర్డిఓలకు మరిన్ని సూచనలు చేశారు. జిల్లాలో పలుచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, దీనితోపాటు వరద వచ్చే అవకాశాలు ఉన్నాయని దీనిని దృష్టిలో ఉంచుకుని, క్షేత్రస్థాయి సిబ్బంది ముఖ్యంగా కుకునూరు, వేలేరుపాడు తహశీల్దార్లు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ముఖ్యంగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడేప్పుడు చెట్లు,టవర్స్,పోల్స్, పొలాలు,బహిరంగ ప్రదేశాల్లో ప్రజలు ఉండలేకుండా అవగాహన కలిగించాలన్నారు. సురక్షితమైన భవనాల్లో ఆశ్రయం పొందేలా చూడాలన్నారు. గిరిజన ప్రాంతాలలోని కొండ వాగులు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున, కాజ్ వే లపై ప్రజలు వెళ్లకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. భారీ వర్షాల కారణంగా వృక్షాలు కూలిపోతే, వెంటనే తొలగించేందుకు రహదారులు, భవనాల శాఖాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూం ఏర్పాటు.

**కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 1800 233 1077,,మరియు 94910 41188**

**ఐటిడిఏ కోటరామచంద్రాపురం 08821-232221**

**ఆర్డీఓ ఆఫీస్,ఏలూరు - 08812-232044 - 9491041424**

**ఆర్డీఓ ఆఫీస్, జంగారెడ్డిగూడెం - 8309705048**

**ఆర్డీఓ ఆఫీస్, నూజివీడు - 08656-232717**

**విద్యుత్ శాఖ - 9440902926**

**ఏలూరు నగరపాలక సంస్థ - 08812-222200, 232101**

# విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా ప్రజలు జాగ్రత్త వహించాలి

**- మండల విద్యుత్ ఏ.ఈ విజయ్ ప్రకాష్**



జనసముద్రం ఆగస్టు 31: డిండి:- వర్షాకాలంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న సమయంలో,తుఫాను వర్షాల సమయంలో విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా ప్రజలు,రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నల్లగొండ జిల్లా డిండి మండల విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ విజయ్ ప్రకాష్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఆయన మాట్లాడుతూ తడిసిన కరెంటు స్తంభాలను తాకరాదని,కరెంటు వైర్లకు తగులుచున్న చెట్లను ముట్టుకో రాదని,విద్యుత్తు లైనుకు చెట్టు కొమ్మలు తగిలితే సంబంధిత అధికారికి తెలియజేయాలని,పార్కులలో, స్టేడియంలో గాని విద్యుత్ స్తంభాలు ముట్టుకోరాదని,ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డులను తడి చేతులతో ముట్టుకోరాదని ఆయన తెలిపారు అన్నారు. బయటపెట్టిన లైట్లు నీటితో తడవకుండా జాగ్రత్త పడాలని,కరెంటు కు సంబంధించిన వస్తువులను తడి చేతులతో ముట్టుకోరాదని,చిన్నపిల్లలను కరెంటు వస్తువుల వద్దకు వెళ్లకుండా చూడాలని,ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకూడదని,గాలి దుమారం వలన తెగిన విద్యుత్తు వైర్లను ముట్టుకోరాదని ఇంటిలో ఉన్న వాటర్ హీటర్ యొక్క స్విచ్ ఆఫ్ చేసి ప్లగ్ తీసిన తర్వాతనే నీళ్లు పెట్టిన వస్తువులను ముట్టుకోవాలని,ఉరుములు మెరుపుల సమయంలో టీవీ యొక్క డిష్ కనెక్షన్ తొలగించాలని,వర్షం వస్తున్నప్పుడు టీవీ ఫ్రిడ్జ్ వాటర్ మోటార్స్,కంప్యూటర్ లు మొదలగు గృహపకరణాల స్విచ్ లను ఆఫ్ చేయాలని లేనిచో షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉందని ప్రజలు జాగ్రత్త వహించాలని విజ్ఞప్తి చేశారు. కరెంటు లైన్ కింద సెల్ఫోన్ మాట్లాడవద్దని తెలియజేశారు. ఇంట్లోకి వచ్చే సర్వీసు వేరు ఏమైనా డ్యామేజ్ అయినచో వెంటనే సంబంధిత విద్యుత్ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లాలని ఆయన తెలిపారు. ప్రతి కరెంటు వస్తువుకు ఎర్త్ కనెక్షన్ తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు.

# హైదరాబాద్ నాగార్జున సాగర్ రూట్‌లో 4 లైన్ హైవే

తెలంగాణలోని రహదారుల అభివృద్ధిపై సీఎం రేవంత్ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. పలు రహదారుల విస్తరణకు కేంద్రంతో సంప్రదింపులు జరుపుతోంది. ఇప్పటికే విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి 4 లైన్లుగా ఉండగా..దాన్ని 6 లైన్లుగా విస్తరించేందుకు సిద్ధమైంది. కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ రావటంతో టెండర్లు పిలిచేందుకు రెడీ అయింది. ఇక మరో హైవే విస్తరణపై కూడా సీఎం రేవంత్ కీలక నిర్ణయం తీసుకున్నారు. టూరిజం అభివృద్ధిలో భాగంగా.. హైదరాబాద్-నాగార్జునసాగర్ మధ్య రహదారి నిర్మాణానికి సిద్ధమయ్యారు. ప్రస్తుతం రెండు లైన్లుగా ఉన్న రహదారిని 4 లైన్లుగా విస్తరించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను సూచించారు. త్వరలోనే ఈ పనులు పట్టాలెక్కించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ రహదారి అందుబాటులోకి వస్తే ఏపీలోని గుంటూరు, ఒంగోలు, ప్రకాశం జిల్లాలకు వెళ్లే వారు కూడా ఇట్నుంచి వెళ్లే ఛాన్స్ ఉంటుంది. విజయవాడ హైవేపై కొంత మేర భారం తగ్గుతుంది. దాంతో పాటు త్వరగా తమ గమ్యస్థానాలకు చేరుకోవచ్చు. ఇక టూరిస్టులను ఆకట్టుకునేలా నాగార్జునసాగర్‌లోని బుద్ధవనంలో ఇంటర్నేషనల్ మ్యూజియం ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. బ్యాక్ వాటర్ వరకు బోటింగ్‌ను పునరుద్ధరించాలని స్పష్టం చేశారు. వీటితో పాటు ఫణిగిరి, నేలకొండపల్లి టూరిజం సర్క్యూట్ ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఇక హైదరాబాద్ నగరంలోని హుస్సేన్‌సాగర్ చుట్టూ స్కైవాక్ వే ఏర్పాటుకు ప్లాన్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పర్యాటకులు సాగర్ అందాలు ఆస్వాదించేందుకు ఈ స్కైక్ వాక్ ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ టూరిజంపై స్పెషల్ ఫోకస్ పెట్టిన సీఎం రేవంత్ ఇప్పటికే పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హైదరాబాద్ నగరం వెలుపల మరో జూపార్క్ నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. సుమారు వెయ్యి ఎకరాల్లో అన్ని సౌకర్యాలతో ఈ జూపార్క్‌ను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. తెలంగాణలో పర్యాటక అభివృద్ధి కోసం కొత్త పాలసీని రూపొందించాలన్నారు. అందుకు ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న అత్యుత్తమ పాలసీలను అధ్యయనం చేయాలని చెప్పారు. ఎకో టూరిజం, హెల్త్ టూరిజం, టెంపుల్ టూరిజంలకు విడివిడిగా పాలసీలను రూపొందించాలని సీఎం అధికారులకు సూచించారు.

# అడపిల్లలు అన్ని రంగాలలో ముందుండాలి

- జిల్లా మహిళా సాదికారిత కేంద్రం ఆధ్వర్యంలో ఉన్నత విద్యా విదానం
- స్కాలర్షిప్ ల పై అవగాహన




జనసముద్రం న్యూస్ ఆగస్టు 31 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ ) పెద్దపల్లి జిల్లాలోని రామగుండం టి. జీ .ఎస్ .డబ్ల్యు. ఆర్ .ఈ .ఎస్ / బాలికల కళాశాలలో పెద్దపల్లి జిల్లా మహిళా సాదికరిత కేంద్రం అవగాహన సదస్సును శనివారం రోజు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాదికరిత కేంద్రం కో ఆర్డినేటర్ దయ. అరుణ జెండర్ స్పెషలిస్ట్, చెంద్రు. స్వప్న, పైనాన్షిటరసీ ,సేరు. సంధ్యా రాని మాట్లాడుతూ ఆడపిల్లల సంఖ్య రోజు రోజుకు తగ్గి పోతుందని, కేంద్ర ప్రభుత్వం బేటీ బచావో బేటీ పడవో పథకాన్ని ఏర్పటు చేసారని, ఆడపిల్లల రేటును పెంచడం,శిశు మరణాల రేటును తగ్గించడమే దీనియొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. అడపిల్లలు,అన్ని రంగాల్లో ముందుండలి,అని వారికి అండగ పాక్ సో చట్టం, 2013,భాల్యా వివాహ నిషేధ చట్టం 2006 చట్టాలు ఉన్నాయని వివరించారు, హెల్ప్ లైన్ నంబర్స్, 1098,181షి టిం , సఖి కేంద్రం,181 సైబర్ క్రైం 1930, సేవల గురించి వివరించారు. అడపిల్లలు చాల జాగ్రతగా ఉండాలని ప్రతి ఒక్కరికి,గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల గురించి తెలిసి వుండాలి అన్నారు, విద్యా ఆయుధం వంటిదని, ఉన్నత విద్యా విధానం స్కాలర్ షిప్ ల గురించి వివరించారు అనంతరం వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం, రుతుక్రమ పరి శుభ్రత, క్లాత్ ప్యాడ్ ఉపయోగం వినియోగం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సాల్: మాదవీ, లెక్చరర్లు: తేజస్వీ, జ్యోతి, రజిత, శ్రీలత, ఇందిరా, నిర్మల, విద్యార్థులు తదితరులు ఉన్నారు

# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను సత్కరించిన రాచకొండ కమిషనర్

- పోలీసుశాఖలో సమర్థవంతంగా క్రమశిక్షణతో పనిచేసి సేవలు మరువలేనివి



మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 31: రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తూ శనివారం పదవీ విరమణ చేసిన జగన్ మోహన్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్, ఉప్పల్ ట్రాఫిక్, శంబయ్య, సబ్ ఇన్స్పెక్టర్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, కరుణాకర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్,హొ అంజయ్య, అసిస్టెంట్ సబ్ ఇనస్పెక్టర్, బొమ్మల రామారం పోలీస్ స్టేషన్,హొ మీరా మోహియుద్దీన్, అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్, ఆర్మ్ హెడ్ క్వార్టర్, అంబర్‌పేట్ మరియు ఆంజనేయులు, ఆర్మ్ హెడ్ కానిస్టేబుల్, ఆర్మ్ హెడ్ క్వార్టర్, భువనగిరి లకు సీ పీ సుధీర్ బాబు ఐపిఎస్ రాచకొండ కార్యాలయంలో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఇన్ని రోజులు పోలీసుశాఖలో సమర్థవంతంగా క్రమశిక్షణతో పనిచేసి సేవలు అందించినందుకు అభినందించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పి. ఇందిర, డీసీపీ అడ్మిన్, మురళీధర్, డీసీపీ ఎస్ ఓ టి, శ్రీధర్ రెడ్డి, ఎసిపి స్పెషల్ బ్రాంచ్, సుగుణ, చీఫ్ అకౌంట్స్ అధికారి, పుష్పరాజ్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సీహెచ్ భద్రా రెడ్డి, కార్యదర్శి జి. కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణాను అడ్డుకోవడంలో సమర్ధవంతంగా పనిచేయాలి:

- రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్






మల్కాజ్గిరి జన సముద్రం న్యూస్ 31: అక్రమ రవాణాను అడ్డుకోవడం కోసం మరింత సమర్థవంతంగా పనిచేయాలని రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపీఎస్ అన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో మానవ అక్రమ రవాణా నిరోధక విభాగంలో ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న ఎన్. చంద్రబాబు రాచకొండ పరిధిలో మానవ అక్రమ రవాణా నిరోధం కోసం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా 2024 లో జాతీయ స్థాయిలో అత్యుత్తమ పనితీరు కనబరచినందుకుగాను, తెలంగాణ ఉమెన్ సేఫ్టీ వింగ్ లో జరిగిన రెండు రోజుల సెమినార్ యందు, మిస్టర్ డి జెలాలం టఫస్సే, చీఫ్ ఆఫ్ ఫీల్డ్ ఆఫీస్, యునిసెఫ్ ఇండియా నుండి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ నేరెడ్ మెట్ లోని రాచకొండ కార్యాలయంలో ఏ హెచ్ టి యు ఇనస్పెక్టర్ చంద్రబాబును అభినందించారు. మానవ అక్రమ రవాణాను అడ్డుకోవడం కోసం మరింత సమర్థవంతంగా పనిచేయాలని, నూతన విధానాలు అవలంబించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ ఎస్ఓటి మురళీధర్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరందిచేది ఎప్పుడు

- మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి




వెల్దండ,సెప్టెంబర్,01(జనసముద్రం న్యూస్) కల్వకుర్తి రైతాంగానికి చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఎప్పుడు ఇస్తారు చెప్పాలని ప్రభుత్వాన్ని మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి ప్రశ్నించారు,శనివారం వెల్దండ మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ నేల వ్యవధిలోనే శ్రీశైలం ప్రాజెక్టు రెండు పర్యాయాలు గేట్ల తీసి నీళ్ళను సముద్రంలో వృదగా వదిలేస్తున్నారని,నీళ్ల వృధాగా పోవడంతో ఈ ప్రాంతానికి ఏమి ప్రయోజనమని,ఇంకా చివరి ఆయకట్ట వరకు సాగునీరు అందించేది ఎప్పుడు అని అదేవిధంగా ఈ ప్రాంతానికి సాగునీరు రాకపోవడం ముఖ్యమంత్రి,ఎమ్మెల్యే చొరవ తీసుకొని చివరాయకట్టు వరకు సాగునీరు అందించే విధంగా కృషి చేయాలని కోరారు,ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో రైతాంగానికి కేఎల్ఐ కాల్వకు సిలువేరు నుంచి కొండారెడ్డిపల్లి వరకు సామర్థ్యాన్ని పెంచి కల్వకుర్తి నియోజకవర్గ రైతాంగానికి సాగునీరు అందించాలని అన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పనుల నిర్మాణానికి అప్పటి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవనేన్ని అదే చొరవతోటి ఈ ప్రాంతానికి సాగునీరు అందించే విధంగా ప్రస్తుత ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చల్లా మధుసూదన్ రెడ్డి పోలే అశోక్ భక్య నాయక్ తదితరులు ఉన్నారు.

## నూతన ట్రాఫిక్ సిఐ వై కృష్ణకు శుభాకాంక్షలు తెలియజేసిన మున్నూరుకాపు సంఘం నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు. 31)జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట పట్టణ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు చేపట్టిన సిఐవై కృష్ణను శనివారం యాదగిరిగుట్ట పట్టణ మున్నూరు కాపు సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు గంగసాని నవీన్ కుమార్,సాయి,అల్లం శ్రీధర్,రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గోలి పింగల్ రెడ్డి




యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు. 31,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన పెద్దింటి భగవంత్ రెడ్డి కుమారుడు లవ కుమార్ రెడ్డి - స్వాతి రెడ్డి ల వివహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.

# మల్కాజ్గిరి మున్సిపల్ కార్యాలయం లో కార్పొరేటర్ శ్రవణ్,అధికారుల రాఖి పండుగ




మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 31: మల్కాజ్గిరి మున్సిపల్ ఆఫీస్ లో మల్కాజ్గిరి డివిజన్ స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ అద్వర్యం లో ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ లో రాఖి వేడుకలను జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డి. ఈ లౌక్య, ఏ. ఈ లు దివ్య జ్యోతి, సత్యాలక్ష్మి, మధురిమ, రాధికా, వనజ, సృజన, ప్రవీణ తదితరులు మల్కాజ్గిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్, ఈ. ఈ లక్ష్మన్ డి. ఈ మహేష్, ఏ. ఈ దీపక్ లకు రాఖి కట్టి మిఠాయిలు తినిపించుకోవడం జరిగింది. తర్వాత వ్యక్తిగతంగా ఒకరికి ఒకరు తోడుంటామని, దేశం కోసం కలిసి పని చేస్తామని ప్రతిజ్ఞ చేసారు.

# శాస్త్రోక్తంగా యాదాద్రి శ్రీవారికి నిత్య కళ్యాణం



యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు. 31)జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణాన్ని అర్చకులు శనివారం శాస్త్రోక్తంగా జరిపించారు. ఉదయం స్వామివారికి సుదర్శన నరసింహ హోమం నిర్వహించిన అనంతరం వర్షం కారణంగా ఆలయ అంతర్ ప్రాకార మండపంలో తూర్పునకు అభిముఖంగా స్వామి,అమ్మవార్లను వేంచేపు చేసి ఆగమశాస్త్రానుసారం కల్యాణోత్సవం జరిపించారు. సుమారు రెండు గంటల పాటు సాగిన వేడుకలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు తీర్చుకున్నారు.

# యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న బీసీ కమిషన్ చైర్మన్



యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు. 23) జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని శనివారం తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చిన ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ ఈవో భాస్కరరావు,అర్చకులు ప్రత్యేక స్వాగతం తెలిపారు. కుటుంబ సమేతంగా అష్టోత్తర పూజల్లో పాల్గొన్నారు. దర్శనం అనంతరం వేద ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు.

# కూతురు బారసాల జరిగిన గంటల్లోనే తల్లి మృతి



ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్) ఆగస్టు 31 కూతురి బారసాల ముగిసిన గంటల్లోనే తల్లి గుండెపోటుతో మృతి చెందింది. ఖానాపూర్ కి చెందిన మామిడాల రాజశేఖర్ శిరీష (28) దంపతులు హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో పనిచేస్తూ అక్కడే నివాసం ఉంటున్నారు వీరికి 21 రోజుల క్రితం కూతురు పుట్టింది గురువారం బారశాల నిర్వహించారు రాత్రి భోజనం చేసిన తర్వాత నిద్రపోయే సమయం లో శిరీష కు చాతులు నొప్పి వచ్చింది ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం రోజున మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు.

# దళిత ఎమ్మెల్యే వేముల వీరేశం ను అవమాపరిచిన పోలీస్ అధికారిపై చర్యలు తీసుకోవాలి

- కుతాడి సురేష్ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు



యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు. 31,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి:- దళిత ఎమ్మెల్యే వేముల వీరేశంను అవమాపరిచిన పోలీస్ అధికారిపై చర్యలు తీసుకోవాలని భువనగిరి జిల్లా కేంద్రంలో ముఖ్యుల సమావేశంలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా అధ్యక్షులు కుతాడి సురేష్ మాట్లాడుతూ నిన్న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ల పర్యటనలో భువనగిరి లో ఈరిగేషన్ శాఖ సమీక్ష సమావేశానికి నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి భువనగిరికి విచ్చేసిన సందర్భంగా హెలిప్యాడ్ వద్దకు స్వాగతం పలకడానికి వెళుతున్న దళిత ఎమ్మెల్యే అయిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంని పోలీసులు గుర్తుపట్టకపోవడం చాలా సిగ్గుచేటు విషయమని అన్నారు. ఎందుకంటే వీరేశం గత 15 సంవత్సరాల నుండి ప్రజాక్షేత్రంలో ఉంటూ రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా పనిచేస్తున్నాడు. భువనగిరి నియోజకవర్గం పక్కన ఉన్న నియోజకవర్గం నిరంతరం ప్రజలలో ఉండే వ్యక్తి వీరేశంను గుర్తుపట్టకపోవడం చాలా బాధాకర విషయం వీరేశం దళితుడని మరియు అగ్రకుల కుట్రల ద్వారా వీరేశంకి అవమానకరం జరిగింది. ఈ సంఘటనకి సంబంధించిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు భవిష్యత్తులో ఇలాంటి విషయం మళ్ళీ పునరావతం కావద్దని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఎవరైతే అధికారి ఉన్నారో వారిపై చట్టపరమైన చర్య తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుతాడి యాదగిరి,జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కుతాటి అంజన్ కుమార్,జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి కవాడి ప్రవీణ్,జిల్లా నాయకులు కుతాటి రాజేష్,కావడి శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు పుల్లగర్’చర్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



జనసముద్రం ఆగస్టు 31 వీపనగండ్ల: పుల్గర్ చర్ల గ్రామంలో గత రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్న సందర్భంగా రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు ఉన్నందున పుల్గర్ చర్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరం అయితే తప్ప ఎవరూ బయటకు రాకూడదని పుల్గర్’చర్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు మాజీ ఉప్ప సర్పంచ్ బీజ్జ నరేష్ మాట్లాడుతూ వీపనగండ్ల మండల గ్రామాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా గ్రామాలల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భారీ వర్షాలు ఉన్నందున కాలువల ప్రవాహము పెరిగే అవకాశము ఉన్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగిన ఎడల సంబంధిత అధికారులకు & పోలీస్ వారికి సమాచారము ఇవ్వాలని కోరారు. గ్రామాలలో ఉన్న మట్టి ఇళ్లల్లో ఉండకూడదు, ప్రజలు విద్యుత్ స్తంభాల వద్దకు వెళ్లకూడదని, చిన్న పిల్లలను తల్లిదండ్రులు వర్షభావ పరిస్థితుల వల్ల ఇంటి నుండి బయటకు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాలలోని ప్రజలు చెరువులు, కుంటలు, కాలువకు చేపలు పట్టుటకు, వెళ్లకూడదని అన్నారు. రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాల కారణంగా అత్యవసర పనులు ఉంటే తప్ప ఎవరు కూడా బయటకు వెళ్లకూడదని ప్రజలను కోరడం జరిగింది

# సఖి కేంద్రం ఆధ్వర్యంలో గాయత్రి డిగ్రీ , పీజీ కళాశాలలో అవగాహన సదస్సు





జనసముద్రం న్యూస్ : ఆగస్టు 31 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ ) పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి డిగ్రీ , పీజీ కళాశాలలో సఖీ కేంద్రం ఆధ్వర్యంలో శనివారం రోజు విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ధారవేణి స్వప్న లీగల్ కౌన్సిలర్ గుర్రాల సుమతి పాల్గొనడం జరిగింది. వీరు మాట్లాడుతూ మహిళలపై దాడులు చేయడం, అసభ్యంగా ప్రవర్తించడం,మొబైల్ లో అసభ్యంగా మాట్లాడడం, సైబర్ క్రైమ్స్ గురించి,వరకట్న నిషేధం గురించి, ఇటీవల మహిళలపై జరుగుతున్న ఆఘాయిత్యాలు గురించి వాటిని ఏ విధంగా ఎదుర్కోవాలో తెలియజేశారు. సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 181 కి కాల్ చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ ప్రిన్సిపల్ జే .రవీందర్ లెక్చరర్స్ పాల్గొన్నారు.

# దళిత ఎమ్మెల్యే వేముల వీరేశం ను అవమాపరిచిన పోలీస్ అధికారిపై చర్యలు తీసుకోవాలి....

- బర్రె జహంగీర్ (బి జె ఆర్ ) మాజీ మున్సిపల్ చైర్మన్



జన సముద్రం జిల్లా ప్రతినిధి: దళిత ఎమ్మెల్యే వేముల వీరేశం ను అవమాపరిచిన పోలీస్ అధికారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కేంద్రంలో జగ్జివన్ రాం విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చెయ్యడం జరిగింది .అనంతరం బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ మాట్లాడుతూ. నిన్న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నీటిపారుదల శాఖ మంత్రివర్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి పర్యటనలో భువనగిరి లో ఈరిగేషన్ శాఖ సమీక్ష సమావేశానికి నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి భువనగిరికి విచ్చేసిన సందర్భంగా హెలిప్యాడ్ వద్దకు స్వాగతం పలకడానికివెళుతున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారిని పోలీసులు గుర్తుపట్టకపోవడం చాలా సిగ్గుచేటు విషయమని అన్నారు ఎందుకంటే విరేశం అన్న గత 15 సంవత్సరాలు ప్రజాక్షేత్రంలో ఉంటూ రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా పనిచేస్తున్నాడు భువనగిరి నియోజకవర్గం పక్కన ఉన్న నియోజకవర్గం నిరంతరం ప్రజలలో ఉండే వ్యక్తి విరేశం అన్న ను గుర్తుపట్టకపోవడం చాలా బాధాకర విషయం వీరేశం అన్న దళితుడని మరియు అగ్రకుల కుట్రల ద్వారా విరేశం అన్న కి అవమానకరం జరిగింది ఈ సంఘటనకి సంబంధించిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు భవిష్యత్తులో ఇలాంటి విషయం మళ్ళీ పునరావతం కావద్దని ఈ సందర్భంగా తెలియజేస్తు ఎవరైతే అధికారి ఉన్నారో వారిపై చట్టపరమైన చర్య తీసుకోవాలని కోరారు లేని యెడల జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దీనావత్ రాజేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ ఎంఆర్పిఎస్ జిల్లా కార్యదర్శి బండారు శివశంకర్ మాదిగ ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు రాజు నాయక్ జర్నలిస్ట్ ఫోరం నాయకులు బండారు జగదీశ్వర్ మాదిగ బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కనుకుంట్ల రమేష్ కుమార్ డాకూరి ప్రకాష్ గందమల్ల మాతయ్య దాసరి అశోక్ దర్గాయి దేవేందర్ పల్లార్ల సహదేవ్ అంజయ్య బాలకృష్ణ శంకర్ కోళ్ల జహంగీర్ మాదిగలి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా చిర్ర ఆదిలక్ష్మి నియామకం



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ (ఆగస్టు 31 శనివారం):- బోనకల్ మండల చిరునోముల గ్రామానికి చెందిన చిర్ర ఆదిలక్ష్మి తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క, ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ మహిళ కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మహిళా కార్యదర్శి చిర్ర ఆదిలక్ష్మి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను పార్టీ ప్రతిష్టతను పాటిస్తానని సోనియాగాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు నాకు నియమించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, దొబ్బల సౌజన్య కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు బంధం నాగేశ్వరరావు, పిసిసి రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్, కాంగ్రెస్ పార్టీ బోనకల్ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు అమ్రేసి ప్రమీల, తెల్లబోయిన తిరుపతిరావు, కుటుంబరావు, దారెల్లి రాకేష్, జనప్రియ, నిమ్మ తోట రాజేష్, చిర్ర మల్లయ్య పాల్గొన్నారు.